


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

మంగళవారం 22 ఏప్రిల్ 2025 పేజీలు 11

### ప్రజావాణిలో వచ్చిన అర్జీలను

# బాధ్యతతో పరిష్కరించాలి

- జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి
- జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 193 అర్జీలు




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను బాధ్యతతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. సోమ వారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నగరంలోని పలు ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి కమిషనర్ వినతులు స్వీకరించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ఆయా విభాగాలకు పంపి తక్షణ చర్యలకు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... ప్రజావాణిలో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును ఆయా విభాగాల అధికారులు బాధ్యతతో పరిశీలించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఫిర్యాదు ను క్షుణ్ణంగా పరిశీలన చేసి సమస్య పరిష్కారానికి కృాషి చేయాలని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయం మెరుగుపరుచుకుని ఒకే ఫిర్యాదు రిపీట్ కాకుండా నివారించాలని సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 82 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 32, ట్యాక్స్ సెక్షన్ 9, శానిటేషన్ 6, ఇంజనీరింగ్ విభాగం 5, అడ్మినిస్ట్రేషన్, హెల్త్, ల్యాండ్ అక్విజిషన్, ఎస్టేట్స్ విభాగాలకు 3 చొప్పున, ప్రాజెక్ట్స్, యు.బి.డి, లేక్స్, ఎలక్ట్రికల్, ఫైనాన్స్, ఎలక్షన్స్, యు.సి.డి విభాగాలకు రెండు చొప్పున, అడ్వర్టైజ్మెంట్, విజిలెన్స్, సిపిఆర్ఓ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందగా, ఫోన్ ఇన్ ద్వారా ఒక ఫిర్యాదు అందింది. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 111 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 40, శేరిలింగంపల్లి జోన్ లో 22, ఎల్బీనగర్ జోన్ లో 21, సికింద్రాబాద్ జోన్ లో 18, చార్మినార్ జోన్ లో 9, ఖైరతాబాద్ జోన్ లో ఒక్క అర్జీ అందింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణుగోపాల్, చంద్రకాంత్ రెడ్డి, పంకజ, వేణుగోపాల్ రెడ్డి, యాదగిరి రావు, అడిషనల్ సి సీ పీ లు, వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాప్రాలో ఆగని అక్రమ నిర్మాణాలు

- పద్మశాలి టౌన్ షిప్‌లో నిబంధనలకు పాతర
- టౌన్ ప్లానింగ్, ప్రజాప్రతినిధుల అండదండలు
- చెలరేగిపోతున్న అక్రమార్కులు...



కాప్రా: మేజర్ న్యూస్: కాప్రా సర్కిల్ పరిధిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలతో అక్రమ నిర్మాణాలు యథేచ్చగా జరుగుతున్నా ఉన్నతాధికారులు ఇటువైపు కన్నెత్తి చూసిన దఖాలాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

మిగతా 2లో



### గగన్‌మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

# వైద్య సేవలు అభినందనీయం

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు,రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఎంతో బాగున్నాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వైద్యులను అభినందించారు. సోమవారం దోమలగూడ గగన్‌మహల్‌లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలకోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలతో ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగితెలుసుకున్నారు. ఆసుపత్రికివచ్చే గర్భిణీలు,గర్భిణీలకు తాగునీరు తగినన్ని అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ఆసుపత్రిలోగల

మిగతా 2లో

### ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా

# పనిచేయాలి

### పిఎసి ఛైర్మన్ ఆరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఆల్విన్ కాలనీ, హైదర్ నగర్, వివేకానంద నగర్, కూకట్ పల్లి (పార్ట్) డివిజన్ల లో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవల్సిన పలు అభివృద్ధి పనుల కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో ఆరెకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అన్ని విభాగాల

మిగతా 2లో

# కాప్రాలో ఆగని అక్రమ నిర్మాణాలు

**మొదటి పేజీ తరువాయి :** కాప్రా, ఏఎస్ రావునగర్, చర్లపల్లి, హెచ్బీకాలనీ, మల్లాపూర్ డివిజన్ల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్నా నిర్మాణాలపై అధికారులు నిర్లక్ష్యంగా వహిస్తూ అందినకాడికి దండుకుంటున్నారనే విమర్శలు న్నాయి. ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని కథనాలు పత్రికల్లో వస్తూన్నా అధికారుల్లో ఏలాంటి చలనం లేకపోవటం శోచనీయం. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లొపించడంలో పట్టణ ప్రణాళికా సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నట్లు సర్కిల్ పరిధిలో చర్చించుకుం టున్నారు. న్యాక్ ఇంజనీర్లు అవినీతికి పాల్పడుతున్నారంటూ కొందరని విధుల్లోనుంచి తొలగించినా మరి కొందరు చైన్ మెన్లు ఇక్కడే ఏళ్ల తరబడి తిష్టవేసుకుని చక్రం తిప్పుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు. అధికారుల బదిలీలు కొనసాగుతున్నా కాప్రా టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న కొందరు మాత్రం గత పదేళ్లకు పైగా ఇక్కడే విధులు నిర్వహించడం ఏమిటో తెలియడం లేదనే చర్చ కొనసాగుతుంది. సర్కిల్ పరిధిలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాల విషయంలో చైన్ మెన్ తనదైన శైలీలో చక్రం తిప్పుతూ వ్యవహరిస్తూ లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరొపనలున్నాయి. తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఏలాంటి పొంతన లేకుండా ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్నా పట్టించుకోవటం లేదు. ఇందకు కొందరు చోట నేతలు భవనానికో రేటు వసూలు చేస్తూ అన్ని తమే చూసుకుంటామని సదరు నిర్మాణదారుల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారనే ఆరొపనలు వినిపిస్తున్నాయి. దీనికి తొడు అధికారులు, మున్సిపల్ సిబ్బంది సైతం అక్రమ నిర్మాణదారులకు వత్తసు పలుకుతూ ఉచిత సలహాలిచ్చి అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నట్లు బొగట్టా. మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణాన్ని అడ్డుకుని సెంట్రింగ్ బాక్సులను తొలగించినా యథేచ్ఛగా నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారంటే అధికారులు అండ ఏ మేరకు ఉందే ఇట్టే తెలుస్తోంది. ఇక్కడి కాలనీలో వెలిసిన నిర్మాణాలు అనుమతులకు విరుద్ధం గా నిర్మించిన భవనాలే అధికంగా ఉండటం గమనార్హం. జిప్లస్ టు అనుమతులు తీసుకొని ఆదనంగా అదనవు అంతస్తులతో పాటు పెంట్ హౌస్ నిర్మాణాలను చేపట్టడం ఇక్కడ సర్వసాధారనమే. గ్రౌండ్, మొదటి అంతస్తులను పూర్తిగా వాణిజ్య సము దాలకు, షెట్టర్లను నిర్మిస్తున్నారు. ఇంటి యజమానులు కేవలం జి ప్లస్ టు అను మతులే తీసుకొని భారీగా అదనవు అంతస్తుల నిర్మాణాలు జరువుతుండటంతో మున్సిపల్ ఆదా యానికి భారీగా గండి పడుతోంది. జీహె చ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది తమదైన శైలిలో ఇంటి యజమాలను నుంచి అందిన కాడికి దండుకుంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహి స్తున్నారనే ఆరోపనలున్నాయి. చైన్మెన్ నుంచి టౌన్ ప్లానింగ్ సిటీ ప్లానర్ వరకు అంతా కరప్షన్లో మునిగితేలుతున్నారనే విమర్శలు లేకపోలేదు.

**అక్రమనిర్మాణాలకు నేతల అండ.....**

**నిబంధనలు మాకు వర్తించవు....**

**మేము ఏమ్మెల్యే తాలూకు....**

కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వెలుస్తోన్న అక్రమ నిర్మాణాలకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులే అండగా నిలుస్తున్నారు. హెచ్బీకాలనీ, ఏఎస్ రావునగర్, చర్లపల్లి డివిజన్ల పరిధిలో కొందరు నిర్మాణదారులు తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు పొంతన లేకుండా ఇష్టానుసారంగా నిర్మిస్తున్నారు. అదనంగా పెంట్ హౌజ్ నిర్మాణం చేస్తూ, ఇదేమని అడిగితే తాము ఎమ్మెల్యే తాలుకంటూ, ఓనాయకుడు మున్సిపల్ అధికారులే తమకు అండగా ఉన్నారంటూ సెలవిస్తున్నారు. ఎక్కడ నిబంధనలు పాటిస్తూ నిర్మాణాలు జరుగుతున్నాయి. తమకేమి నిబంధనలు పట్టవన్నట్లు సెలవిస్తున్నారు. సామాన్యుడికో న్యాయం , పలుకుబడి వ్యక్తులకో న్యాయమా అధికారులే చిత్తశుద్ధితో వ్యవహరించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు

# ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి :**

అధికారులు కలిసి సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండలని, ప్రజా సమస్యల పై అధికారులు నిర్లిప్తతను విడాలని, మీ దృష్టికి ప్రజల నుండి వచ్చిన ప్రజా సమస్యల పై స్పందించే అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. అదేవిధంగా ప్రజావసరాల దృష్ట్యా కాలనీ లలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా పరిగణలోకి తీసుకోని త్వరిత గతిన పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని కోరారు. పనులలో వేగం పెంచాలని అలసత్వం ప్రదర్శిచకూడదని, పెండింగ్ రోడ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకోవాలని, మంజూరైన అభివృద్ధి పనులకు త్వరలోనే శంకుస్థాపన చేయాలని, శంకుస్థాపన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు తెలియచేసారు.రాబోయే వర్షాకాలం లోపు నాలల పూడికతీత పనులు వేగవంతం చేయాలని, వర్షాకాలంలోపు నాలలలో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ,అవసరమున్న చోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు తెలియచేసారు. కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేశారు. ప్రజలకు ఎల్లవేళలలో అందుబాటులో ఉండి, క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా పనిచేయాలని కోరారు. అన్ని కాలనీలను సమగ్ర అభివృద్దే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఈఈ గోవర్ధన్ గౌడ్ డీఈలు రమేష్ , నిఖిల్, ఏఈలు రాజీవ్, శ్రావణి, సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ విద్యార్థులకు శుభవార్త

## అనురాగ్,అరిజోనా విశ్వవిద్యాలయం మధ్య కీలక ఒప్పందం

అమీర్ పేట,మేజర్ న్యూస్:అనురాగ్ విశ్వవిద్యాలయం,అరిజోనా స్టేట్ విశ్వవిద్యాలయం మధ్య కీలక భాగస్వామ్య ఒప్పందం కుదిరింది.భారతీయ విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను సులభతరం చేయడం ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశం.తద్వారా విద్యార్థులు కంప్యూటర్ సైన్స్,ఇంజనీరింగ్,వ్యాపారం,మేనేజ్మెంట్ వంటి రంగాల్లో బ్యాచిలర్ లేదా మాస్టర్ డిగ్రీలను సాధించే అవకాశం పొందుతారు.భారత్లోని అనురాగ్ విశ్వవిద్యాలయం ఇంటర్నేషనల్ కాలేజీలో విద్యార్థులు తమ చదువును ప్రారంభించి,తర్వాత అమెరికాలోని ఏఎస్ యు లో తమ డిగ్రీని పూర్తి చేయవచ్చు.అలా 40 శాతం వరకు ఖర్చును ఆదా చేస్తూ,ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డిగ్రీని సులభంగా పొందవచ్చు. ఈ భాగస్వామ్యం అంతర్జాతీయ విద్యకు అవకాశాలను పెంచుతుంది.దేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుంది.ప్రపంచీకరణ వేగంగా జరుగుతున్న ఈ కాలంలో విద్యార్థులు విజయవంతంగా ఎదగడానికి అవసరమైన సామర్థ్యాలను అందిస్తుంది.స్పష్టమైన, ఖర్చు తగ్గించే విద్యను అందించడంతోపాటు,ఇది విద్యార్థులకు అంతర్జాతీయ అనుభవాన్ని కలిగిస్తుంది.పోటీతత్వ ప్రపంచంలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలను అందిస్తూ,అంతర్జాతీయ విద్యను తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తెస్తుంది.ఈ సందర్భంగా అనురాగ్ విశ్వవిద్యాలయం,ఏఎస్యూ సంయుక్తంగా హైదరాబాద్లో ఒక ముఖాముఖి సమావేశాన్ని నిర్వహించాయి.ఈ సమావేశంలో అమెరికా కాన్సులేట్,ఎడ్యుకేషన్ యూఎస్ఏ,హైదరాబాద్లోని ప్రముఖ అంతర్జాతీయ పాఠశాలల ప్రిన్సిపాళ్లు,కౌన్సెలర్లు పాల్గొన్నారు.ఈ భాగస్వామ్యం భారతీయ




విద్యార్థుల విద్యా,వృత్తిపరమైన భవిష్యత్తును రూపొందించే అవకాశాలను ప్రదర్శించింది.అనురాగ్ విశ్వవిద్యాలయం చైర్మన్ డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ఒప్పందం...తక్కువ ఖర్చుతో,ఉన్నత నాణ్యత కలిగిన అంతర్జాతీయ విద్యను అందించాలనే మా సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందని ఏఎస్యూలో చేరేందుకు సులభమైన మార్గాలను సృష్టించడం ద్వారా,భారతీయ విద్యార్థులు ప్రపంచ స్థాయిలో విజయం సాధించే సామర్థ్యాన్ని పొందుతారన్నారు.ఏఎస్యూ గ్లోబల్ పార్టనర్షిప్ డెవలప్మెంట్ సీనియర్ డైరెక్టర్ క్రిస్ జాన్సన్ మాట్లాడుతూ ఇది భాగస్వామ్యం కంటే ఎక్కువ – ప్రపంచ ఆవిష్కరణలకు శక్తివంతమైన కూటమి.ఏ ఎస్ యు మరియు అనురాగ్ విశ్వవిద్యాలయం అడ్డంకులను ఛేదించి భవిష్యత్తును కలిసి నిర్మిస్తున్నాయన్నారు. ఇక్కడ ప్రారంభమయ్యేది కేవలం మార్పు కాదు – ఇది ప్రపంచ స్థాయిలో పరివర్తన అని తెలిపారు.

# గగన్మహల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అభినందనీయం

**మొదటి పేజీ తరువాయి :**

లెబరేటరిని,ప్రసవ గది,ఐ.పి. వార్డును,స్కానింగ్ రూమ్ను పరిశీలించి అనవసరంగా ఉన్న వస్తువులను తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో తగినన్ని మందులు ఉన్నాయా,ఏమైన షార్ట్ ఫాల్ ఉన్నాయని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు డి.ఎం.హెచ్.ఓ.డా. జయమాలిని,మెడికల్ ఆఫసీర్ డా. రాజ్య లక్ష్మి,తహసిల్దార్ సంధ్యారాణి,వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# తొంట బాబుకు దళిత రత్న అవార్డు




హయత్ నగర్, మేజర్ న్యూస్: తెలంగాణ దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యువకులకు సామాజికంగా ఆర్థికంగా, సలహాలు సూచనలలిస్తూ వారి అభివృా ఎద్ధి కోసం సహకరిస్తున్నందుకు, వివిధ




సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటూ నవతరానికి యువ నాయకుడిగా ముందుకు సాగుతున్న తొంట బాబు దళిత రత్న అవార్డును అందుకున్నారు. ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు, తెలంగాణ సాంస్కృఎతిక సారధి చైర్ పర్సన్ గద్దర్ కూతురు వెన్నెల, మాజీ మంత్రి పుష్పలీల, మాజీ బీసీ సంక్షేమ అధ్యక్షులు వకుళాభరణం, ఇండియా బ్రాండ్ అంబాసిడర్ డాక్టర్ వినోద్, యునైటెడ్ ఫోరం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ చైర్మన్ కుమారస్వామి చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును అందుకున్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల సందర్భంగా ప్రశంసిస్తూ
అవార్డును అందజేశారు.

# బాలానగర్లో మూల నివాసి బహుజన్ సమాజ్ జోడో యాత్ర

## విశాల జనసభ సభలో పాల్గొన్న బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃమూల నివాసి బహుజన్ సమాజ్ జోడో యాత్ర విశాల జన సభ కార్యక్రమం ఆదివారం మహబూబ్నగర్ జిల్లా బాలానగర్ మండలం కేంద్రంలో జరిగింది. బహుజన్ ముక్తి పార్టీ జాతీయ అధ్యక్షుడు దాసురామ్ నాయక్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన నేషనల్ ఓబిసి మోర్చా రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా ఆధ్వర్యంలో జరిగిన ఈ జన సభ కార్యక్రమంలో ప్రజా పార్టీ అధ్యక్షులు, బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ పాల్గొని దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడుస్తున్నాకూడా నేటికి 90 శాతం ప్రజలు ఆర్దిక, సామాజిక, రాజకీయ రంగాలలో వెనుకబడి ఉన్నారన్నారు. దీనికంతటికి అగ్రవర్ణ పాలకుల పాలనా విధానమే కారణమని, ప్రపంచంలో ఎంతో అభివృద్ధి సాదించిన దేశాలు సైతం బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహిస్తుండగా, భారత దేశంలోని పాలకులు మాత్రం ఇ.వి.యం లను ఎన్నికల్లో వినియోగించ డం ఏంటని ప్రశ్నించారు. అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన భారత దేశంలో ఇవిఎమ్లు వాడడం బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతిని అడ్డుకోవడమేనన్నారు. దేశంలోవెనుకబడ్డ ఇబిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఏర్పాటు చేసి బడుగుల అభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగాలని ఈ సందర్బంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

# వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన ఛలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అడుగడు గునా వివక్షకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత, పెద్దలు కేసీఆర్ కి, బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్ లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, వులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ కు చెందిన తాటి శ్రీనివాస్ అనారోగ్య పరిస్థితులతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారికి మెరుగైన వైద్యచికిత్స నిమిత్తం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 2,50,000 ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రవేట్ ఆసుపత్రిలకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందుతుంది అన్నారు. సీఎం సహాయానిధి పేద ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. నియోజకవర్గ ప్రజలు సిఎంఆర్ఎఫ్, ఎల్ వో సి లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# పిల్లలు లలిత కళలపై దృష్టి పెట్టాలి : చలసాని భారతి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : సెలవులు వచ్చాయంటే పిల్లలకు అదో ఆటవిడువు. ఆడుకోవాలి, పాడుకోవాలి. ముఖ్యంగా లలిత కళలపై దృఎష్టి పెట్టాలని ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి అన్నారు. సోమవారం నిజాంపేటలోని శ్రీరామ్ పాఠశాలలో ఆదర్శ్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వేసవి జాగ్రత్తల శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ జి. శ్రీలత ఈ వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేసారు. ఈ వేసవి సెలవులను ఆనందదాయకంగా మార్చుకోవడానికి కొన్ని చిట్కాలను పిల్లలకు వివరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి మాట్లాడుతూ ఈ వేసవిలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కువ జాగ్రత్తగా చూసుకోవాలని, పిల్లలను ఇంట్లోనే ఎక్కువగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. వారు ఇంట్లో కూర్చొని చేయగలిగే కొన్ని కార్యకలాపాలను వారికి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు చలసాని భారతి, జనరల్ సెక్రటరీ గూడూరు శ్రీలత , జాయింట్ సెక్రటరీ పద్మకాంతి, ఈసీ సభ్యులు సుజాత, నాగలక్ష్మి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సేవలలో సైబరాబాద్ పోలీసుల పాత్ర అభినందనీయం

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్



బాలానగర్ మేజర్ న్యూస్ : సైబరాబాద్ పోలీస్ సమాజ సేవలో ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. వారు నేరాలను అరికట్టడమే కాకుండా, ప్రజల అవసరాలను తీర్చడానికి కూడా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు ముందుందనటంలో అతిశయోక్తిలేదు. బాలానగర్ డివిజన్ పరధిలోని నర్సాపూర్ చౌరస్తా వద్ద బాలానగర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఐపీస్, సోమవారం బాలానగర్ ఏసీపీ హనుమంతా రావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ సురేష్ కుమార్ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దప్పిక తీర్చేందుకు బాలానగర్ పోలీస్ సిబ్బంది చేస్తున్న సామాజిక కృాఎషి అభినందనీయమని అన్నారు. వివిధ పనులపై బాలానగర్ కేంద్రానికి వచ్చేవారికి వేసవిలో దప్పిక తీర్చడం సమాజసేవ చేయడమేనని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేపట్టాలని పేర్కొన్నారు. బాలానగర్ పోలీస్ సేవలను, అవగాహన కార్యక్రమాలను గూర్చి కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ సీఐ నర్సింహా రాజు, బాలానగర్ ట్రాఫిక్ సీఐ ఎన్. సురేష్, డిఐ నాగి రెడ్డి, ఎస్ఐ హాజీ మియా ఇతర సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

# హెచ్ఆర్‌పిఎస్ అవార్డులు ప్రదానం...



రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్(హెచ్ఆర్‌పీఎస్,సామాజిక న్యాయం కోసం)సంస్థ సేవారత్న,ప్రతిభారత్న పురస్కారాలను రవీంద్రభారతిలో ప్రదానం చేసింది. 30మంది వివిధ రంగాలకు చెందిన ప్రతిభావంతులకు ఈ పురస్కారాలను అందించారు. కొంపల్లిసత్యనారాయణ(అధ్యక్షులు)అనూరాధ,బీరెల్లి చంద్రశేఖర్ గుప్త కార్యక్రమాన్ని సమన్వయం చేసారు. నర్సింహులు,రమేశ్‌గుప్త,క్రిష్ణమూర్తి గుప్త, ,వెంకటేశ్‌గుప్త,ఎంకేబాబు,కొణతం సాయికుమార్ గుప్తపులిగిళ్ళ మల్లేశం,టి.శ్రీనివాస్,నున్నాశ్రీనివాస్,డా.వెంకట్‌కుమార్‌స్వామిసోమిశెట్టి వెంకట్ గోపాల్ పవన్...తదితరులు ఈ అవార్డులు అందుకున్నవారిలో ఉన్నారు.

# ఓమ్ని ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ రాజేష్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వేసవికాలంలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐ రాజేష్ అన్నారు. ఓమ్ని హాస్పిటల్స్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సిఐ రాజేష్ హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఓమ్ని హాస్పిటల్ సిఓ డాక్టర్ వారిస్, ఎస్పై రామకృష్ణ , జీయం శ్రీనివాస్, హెచ్ఆర్ విజయ్ , అసిఫ్ ఖాన్, కృష్ణ రెడ్డి, అశోక్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సి.ఎం.ప్రజావాణి,జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిల్లో జిల్లాకు చెందిన ప్రజలు అందజేసిన ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజలనుంచి నేరుగా ఆర్జీలను స్వీకరించారు. ప్రజలనుంచి సేకరించిన 99 ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత జిల్లా అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు కదిరవన్ పలని,జి. ముకుందరెడ్డి, సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,జిల్లా అధికారులు పవన్‌కుమార్,ఆశన్న, సుబ్రమణ్యం, కోటాజీ,సురేందర్,రాజేందర్,శ్రీరామ్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలో అమలు చేస్తున్న పథకాలు భేష్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి ద్వారా నగరంలో అమలు చేస్తుతున్న వివిధ పథకాలు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రజలకు దోహద పడే విధంగా పథకాలు బాగున్నాయని నాగాలాండ్ సీనియర్ సివిల్ సర్వీసెస్ అధికారులు అభిప్రాయపడ్డారు. ఈ నెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు నాగాలాండ్ సీనియర్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్లకు పబ్లిక్ పాలసీ, ఆన్ గుడ్ గవర్నెన్స్ అండ్ ప్రాజెక్ట్ మేనేజ్మెంట్ పై శిక్షణలో భాగంగా సోమవారం జిహెచ్ఎంసికి విచ్చేసిన వారికి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి ప్రజలకు అందిస్తున్న సేవలు, సంస్థ ఆర్థిక వనరులు, మౌలిక సదుపాయాలు, అమలు చేస్తున్న వివిధ పథకాల గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, భవన నిర్మాణ వ్యర్థాలు (సి అండ్ డి), హెల్త్, వెటర్నరీ, ఎంటమాలజీ, ఫుడ్ సేఫ్టీ యాక్టివిటీస్, ఇంజనీరింగ్ మెయింటెనెన్స్, ఎస్.ఎన్.డి.పి, గతంలో ఎస్.ఆర్.డి.పి ద్వారా చేపట్టిన పనులు ప్రస్తుతం హెచ్ సిటీ ద్వారా చేపడుతున్న పనులను వివరించారు. అంతేకాకు ఒడా, రెవెన్యూ, యు బి డీ, స్పోర్ట్స్, గతంలో చేపట్టిన రెండు పడకల గదుల ఇళ్ల పంపిణీ ప్రస్తుతం ఇందిరమ్మ ఇళ్లు, నాలా పూడికతీత, మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్, స్ట్రీట్ లైట్, ఫేషియల్ అటెండెన్స్, ట్రేడ్ లైసెన్స్, జి.ఐ.ఎస్ సర్వే, ఇంజనీరింగ్ రోడ్ నెట్ వర్క్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జంక్షన్ ఇంప్రూవ్మెంట్, మోడల్ గ్రేవ్ యార్డ్, ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్లలో అమలు చేస్తున్న విధానాలను, జీహెచ్ఎంసీలో చేపట్టిన హై సిటీ డెవలప్మెంట్ వర్క్స్, యు.సి.డి, ఇందిరా మహిళా శక్తి పథకం, ఎస్.హెచ్.జి లకు బ్యాంకు లింకేజీ, ఇందిరా మహిళా శక్తి, ఎస్టేట్స్, గ్రీవెన్స్ రిడ్రసల్ మెకానిజం తదితర సంక్షేమ అభివృాఎద్ధి పథకాల గురించి వివరించారు. అనంతరం నాగాలాండ్ సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ల బృాఎందం క్షేత్ర పరిధిలో పర్యటనలో భాగంగా సాలిడ్ వేస్ట్ నిర్వహణ పై జవహర్ నగర్ డంపింగ్ యార్డును అధ్యయనం చేయడానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ సీనియర్ సివిల్ సర్వీసెస్ వివిధ విభాగాల జాయింట్ సెక్రటరీ లు రెనబొమో ఒడియు, శ్రీమతి విక్వినో చలె, శ్రీమతి కుస ఫితు, శ్రీమతి సంగిట్ల జమిర్, శ్రీమతి అవేలు రుహో, వై చింగ్యక్ కొన్యక్, మొహోమ్మ తుంగాయ్, అడిషనల్ డిప్యూటీలు కెయిరంగ్ దింగ్ హిగుల్, పి.జమెస్ స్వా, శ్రీమతి ఎస్.అత్సుంగ్లా, డిప్యూటీ సెక్రటరీ శ్రీమతి లివిటోలి సుఖాలు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్‌లపై కలెక్టర్‌కు వినతి పత్రం అందించిన లష్కర్ జిల్లా సాధన సమితి.. 15 రోజుల్లో లబ్దిదారులకు అందచేస్తానని కలెక్టర్ హామీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ హమాలీ బస్తీలో ప్రభుత్వంలో డిగ్నిటీ హౌసింగ్ స్కీమ్ నిర్మించి ఇచ్చిన వాటిలో 65 ఇండ్లు ఇవ్వకుండా ప్రభుత్వం నిలిపివేసిన విషయం తెలిసిందే. గతంలో ఈ 65 ఇండ్లకు సంబంధించిన లబ్దిదారులు లష్కర్ జిల్లా సాధన సమితి ప్రధాన కార్యదర్శి సాధం బాలరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌ను కలిసి 65 ఇండ్ల లబ్దిదారుల పత్రాలను పరిశీలించి అందులో మిగిలిన పనులను పూర్తిచేసి లబ్దిదారులకు అందచేయవలసిందిగా కోరుతూ వినతి పత్రం అందించారు. దానికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ ఆర్‌డిఓ సాయిరామ్ ఇతర అధికారులతో మాట్లాడి 15 రోజులలోగా లబ్దిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ ను కలిసిన వారిలో లష్కర్ జిల్లా సాధన సమితి సభ్యులు శైలందర్, శ్రీకాంత్ రెడ్డి, అజీజ్‌తో పాటు లబ్దిదారులు అంజయ్య, రవి కుమార్, మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఇబ్బందుల్లో గణేష్ టెంపుల్ చౌరస్తా

- వ్యాపార సముదాయాలతో తీవ్ర ఇక్కట్లు
- ఆలయం ముందు రాకపోకలకు ఇబ్బందులంటున్న భక్తులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఆధ్యాత్మికతకు, వ్యాపార, వాణిజ్య రంగాలకు నిలయమైన వనస్థలిపురంలో రోజు రోజుకు వాహనాల రాకపోకలు పెరుగుతున్నాయి. ఒకప్పటి జనాభాకు అనుగుణంగా ఏర్పాట్లు చేసిన రహదారులు పెరిగిన వాహనాల రద్దీతో తీవ్ర ట్రాఫిక్ మయంగా మారాయి. ముఖ్యంగా వనస్థలిపురంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా ఉంది. ఈ దేవాలయంలో ప్రాంగణంలో ఏడు ఆలయాలు ఉన్నాయి. దేవాలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా మంగళవారం, శుక్రవారం గణేష్ టెంపుల్ ప్రాంగణంలోని శ్రీ దుర్గ అమ్మ వారి ఆలయానికి విశేషంగా భక్తులు విచ్చేసి అమ్మ వారికి తమ మొక్కులు తీర్చుకుంటారు. ఆలయం ముందు వాహనాల పార్కింగ్ కోసం విశాలమైన స్థలం ఉంది. దేవాలయం వెనుకాల వనస్థలిపురంతో పాటు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని కాలనీలతో పాటు శివారు కాలనీలకు వెళ్లే ప్రధాన రహదారి ఉంది. ఆలయం ఇరు వైపుల కూడాప్రధాన రహదారులు ఉన్నాయి. ఈ దారుల గుండా నిత్యం వేలాది వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. అలాంటి ప్రాంతంలో ఉన్న వ్యాపార సముదాయాలకు వాహనాల పార్కింగ్ సదుపాయం లేక పోవడంతో వ్యాపార సముదాయాల ముందే వాహనాల పార్కింగ్ చేయడంతో వాహన రాకపోకవలకు తీవ్ర



ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇప్పటికే ఇబ్బందిగా మారిన ట్రాఫిక్ ఇబ్బందులకు తోడు దేవాలయం కమిటి వారు ఆలయం ముందు పూజా స్టోర్‌లకు ఇష్టాను సారంగా అనుమతులు ఇవ్వడం, ఆలయం వెనుక వైపు వాణిజ్య సముదాయాలు ఏర్పాటు చేయడంతో మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయని స్థానికులు, భక్తులు వాపోతున్నారు. ఎంతో ప్రసిద్ధి గాంచిన గణేష్ టెంపుల్ ప్రాంతం గతంలో ఆధ్యాత్మిక చింతనకు నిలయంగా ఉండేదని నేడు ట్రాఫిక్ ఇబ్బందుల్లో కూరుకు పోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కల్పించుకొని ఆలయ ప్రాంతాన్ని ట్రాఫిక్ రద్దీలేని ప్రాంతంగా తీర్చి దిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

## తెలంగాణను దేశంలోనే నెంబర్ 1గా నిలిపింది కేసీఆర్

### బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్



కొంపల్లి, మేజర్‌న్యూస్ః తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలిపింది మాజీ సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం 125 - గాజులరామారం డివిజన్ పరిధి యండమూరి ఎన్‌క్లేవ్ నందు నిర్వహించిన నాయకుల, కార్యకర్తల సమావేశానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృద్ధి సాధ్యమని నమ్మి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు మన అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పిలుపునిచ్చారు. అందుకుగాను అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి, నాయకులు ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, మక్సూద్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, దూలప్ప, రంజాన్, మల్లారెడ్డి నగర్ ఫేస్ -2 అధ్యక్షులు నాగభూషణం, మహిళా నాయకురాలు మామి, దుర్గా, ఊర్మిళ, సాజిదా, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రశాంతి విద్యా నికేతన్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ప్రశాంతి విద్యా నికేతన్ 1995-96 పదవ తరగతి విధ్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల స్థాయిలో వారు చేసిన అల్లరి చేష్టలు, ఆట పాటలను గుర్తు చేసుకుంటు ఆప్యాయంగా గడిపారు. అనాటి మధు స్మృతులను నెమరు వేసుకుంటు ఒకరినొకరు ఆత్మీయ పలకరింపులు, అలింగనములతో సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా సమ్మేళనంలో పాల్గొన్న గురువులను సన్మానించుకొని తమ గురు భక్తని చాటుకున్నారు. ఈ సమ్మేళనంలో స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రారెడ్డి, పార్వతి, లక్ష్మి నాగభూషణం, సబిత, శంకర్‌రెడ్డి, విధ్యార్థులు పాల్గొన్నారు.

# చెయ్యి తడిపితే కానీ అధికారులు పని చేయరా..?

▶▶ మల్కాజిగిరి 'ప్రజావాణి'లో కాలనీ వాసుల ప్రశ్న
▶▶ శివపురి కాలనీలో విచారణ చేపట్టిన
▶▶ హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ అధికారి మహేశ్వరి





మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : చెయ్యి తడిపితే కానీ పని చేయరా...? అని కాలనీ వాసులు అధికారులను ప్రశ్నించిన వైనమిది. సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాల యంలో డీసీ రాజు అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజల నుంచి ప్రజావాణిలో ఫిర్యాదు లు వెల్లువెత్తాయి. విద్యుత్ తీగలకు ఆను కుని ఉన్న చెట్ల కొమ్మలు కొట్టివేత, శానిటై జేషన్, టౌన్ ప్లానింగ్, స్ట్రీట్ లైట్స్ డిపార్ట్మెంట్ లలో ఏ పని కూడా చేయడం లేదని స్థానికు లు వాపోయారు. చెయ్యి తడపనిదే పని చేయడం లేదని పలువురు డిసి రాజు ఎదు ట ఆవేదన వ్యక్తం చేశారు. విమలదేవినగర్ కు చెందిన సత్య, విష్ణుపురికి చెందిన శారదా అనే మహిళలు హార్టికల్చర్ విభాగం అధికా రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.సూపర్ వైజర్ వెంకటేష్ తమ వద్ద డబ్బులు తీసుకున్నాడని, పని చేయమంటే తమతో అసభ్యంగా మాట్లాడుతున్నాడని వారు ఫిర్యాదు చేసారు. మీరు చేయాల్సిన పనికి మేము లంచం ఎందుకు ఇవ్వాలని సదరు మహిళలు ప్రశ్నించారు.దోమల సమస్య తీవ్రంగా ఉందని, ఎన్ని సార్లు ఫిర్యాదు చేసి నా పట్టించుకునే నాథుడే లేదని మహిళలు తమ ఆవేదన వెలిబుచ్చారు. హార్టికల్చర్ అధికారులను నిలదీసిన కాలనీ వాసులు

హార్టికల్చర్ విభాగం సూపర్ వైజర్ వెంకటేష్ పైన శివపురి కాలనీ వాసులు ఫిర్యాదు చేయ డంతో సోమవారం హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ నుంచి మహేశ్వరి ఎంక్వయిరీ కి వచ్చారు.కాలనీ వాసులు మాట్లాడుతూ.. తమ కాల నీలో సమస్యలపై అనేక మార్లు ప్రజావాణి లో ఫిర్యాదు చేసినా, డబ్బులు సమర్పించు కున్నా పనులు చేయడం లేదని, ముఖ్యంగా వెంకటేష్ తమతో అసభ్యంగా మాట్లాడుతు న్నారని, ఇళ్ళల్లో ఉండే మహిళల పట్ల ఈ విధంగా మాట్లాడటం సమంజసమేనా...? అని మహిళలు ప్రశ్నించారు. వెంకటేష్ ప్రవ ర్తన చూసి, లాగి కొట్టాలని తనకు అనిపిం చిందని ఓ మహిళ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజావాణిలో డీసీకి వినతిపత్రం సమర్పించిన వారిలో మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ ఉరపల్లి శ్రవణ్ కుమార్, బీజేపీ సీనియర్ నాయకు లు బక్కనాగరాజ్, సీతారాం, కృష్ణ, నందు, సుబ్బారావు, సూరజ్ సింగ్, విజయ్ కుమార్, వెంకటేష్, సత్య, శారదా, సులోచన, మహేశ్వ రి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ "ఛలో వరంగల్" వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



కొంపల్లి, మేజర్న్యూస్ః పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఉద్యమ నాయకులు, జీడిమెట్ల డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా రూపొందించిన "ఛలో వరంగల్" బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల గోడ పత్రికను బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అడుగడుగునా వివక్షకు గురైన తెలంగాణను స్వరాష్ట్ర సాధనతో బంగారు మయంగా మార్చిన ఘనత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అత్యంత ఘనంగా ఈనెల 27న వరంగల్‌లో నిర్వహించే ఈ రజతోత్సవ వేడుకలకు జీడిమెట్ల డివిజన్ నుంచి భారీగా నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, గుమ్మడి మధుసూదన్ రాజు, నరేందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, అనిల్, పులి మహేష్, నిజాంపేట్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు, మాజీ డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ పాల్గొన్నారు.

# చెరువు పరిసరాలలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు కృషి

**ప్రజా అవసరాలను గుర్తించి మరో సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళిక బి కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి**





కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :సరూర్ నగర్ చెరువులో మురుగు నీరు నేరుగా కల్వకుండా ఏర్పాటు చేసిన సేవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ (ఎస్ టి పి) ప్రస్తుతం వస్తున్న మురుగు నీరు కెపాసిటీ సరిపోవడం లేదని అందుకే మరో ప్లాంట్ ఏర్పాటు చేసే విదంగా చర్యలు చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జీ హెచ్ ఎం సీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రాజెక్ట్స్ చీఫ్ జెనరల్ మేనేజర్ సుజాత , సుబ్రహ్మణ్యం మరియు గ్రీన్ పార్క్ కాలనీ, తపోవన్ కాలనీ, త్రిమూర్తి కాలనీ, బాలాజీ నగర్ వాసులతో కలసి ప్రస్తుతం ఉన్న 2.5 ఎం ఎల్ డి ప్లాంట్ తో పాటు నూతన ఎస్ టి పి ప్లాంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. సరూర్నగర్ చెరువు ను సుందరంగా తీర్చి దిదడం తో పాటు మురుగు నీరు నేరుగా చెర కుండా మరో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కాలుష్యం కారణంగా పార్క్ కు వచ్చే సందర్శకులు ఇబ్బంది పడుతున్నారని వారికీ ఆహ్లాదని పంచె విదంగా అభవృద్ధి చేస్తామని అన్నారు.తపోవన్ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ లో నుంచి వచ్చే నాలా లను ఎస్ టి పి ప్లాంట్ కు అనుసంధానం చేసి మురుగు నీరు శుద్ధి చేసి చెరువులోకి వదిలే విదంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఇప్పటికే కాలనీ వాసులు ఇబ్బందులు పడకుండా మౌళికా సదుపాయాలు కలిపించడం జరిగిందని అన్నారు. నూతన ఎస్ టి పి ప్లాంట్, నూతన బ్రిడ్జి ఏర్పాటు తో ప్రజల ఇబ్బందులు తొలగానున్నాయని అన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్స్ చీఫ్ జెనరల్ మేనేజర్ సుజాత కాలనీ అధ్యక్షులు జగన్ రెడ్డి, సురేష్, మధు, ప్రసాద్, గోవర్ధన్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు. నాయకులు పలుసం శ్రీధర్ గౌడ్,సుధీర్ రెడ్డి,ప్రవీణ్ రెడ్ట్, జూపల్లి ప్రవీణ్, శోబీ, రోహిత్ రెడ్డి, శ్రవణ్ గుప్తా,మనోజ్, నరేష్, వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన రక్షణకు తొలి అడుగు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అబిడ్స్ , స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు ర్యాన్ మరియు ద గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు వచ్చే క్యాన్సర్ పై అవగాహన మరియు పరీక్షల నిర్వహణ కార్యక్రమము సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ద గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సంస్థాపకులు మరియు సీఈఓ డాక్టర్ చిన్నబాబు సుంకవల్లి ముఖ్య అతిథిగా, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక వక్తగా హాజరయ్యారు.ముఖ్య అతిథి డా. చిన్న బాబు సుంకవల్లి మాట్లాడుతూ.. క్యాన్సర్ అనేది ఒక వైద్య సమస్య మాత్రమే కాదు జీవితాలను మార్చివేసే ఒక యథార్థం అని అన్నారు. క్యాన్సర్ ను ముందుగా గుర్తిస్తే చికిత్స చేయవచ్చు, నివారించవచ్చు మరియు పూర్తిగా కోలుకోవచ్చు అని చెప్పారు. మహిళలలో స్థన క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ మరియు అండాశయ క్యాన్సర్ లు సర్వసాధారణంగా వస్తుంటాయి. సరైన సమయంలో పరీక్షలు చేయించుకుంటే వీటిని నివారించవచ్చని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. అవగాహన అనేది రక్షణకు తొలి అడుగని, ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని తాను తెలుసుకోవాలని చెప్పారు. మహిళలు తరచూ తమ ఆరోగ్యాన్ని ఫణంగా పెట్టి తమ కుటుంబ సభ్యుల గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారని అన్నారు. ప్రతి ఇంట్లో మహిళల ఆరోగ్యం గురించి మాట్లాడుకోవడం సాధారణ

మవ్వాలని కోరారు. ఈ సందర్భంగా గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి మొబైల్ మెడికల్ పరీక్షల వాహనం ద్వారా మామోగ్రామ్, హెచ్ పి వి, ఎక్రేస్ మరియు పాప్స్మియర్ పరీక్షలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా 159 మంది మహిళలకు వైద్యులు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మరియు రెస్పాండెంట్ కే కృష్ణారావు, మేనేజ్మెంట్ సభ్యులు ఆర్ ప్రదీప్ రెడ్డి , టి రాకేష్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , స్టూడెంట్ సపోర్ట్ సిస్టం డైరెక్టర్ డాక్టర్ వి అనురాధ , వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రమణమూర్తి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ , అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ఆనందంతో జీవించారని ఆల్విన్ కాలనీ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు.కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంబిపూర్ రాజు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రీతి ఆధ్వర్యంలో డివిజన్ లోని ఎన్టీఆర్ నగర్ చాలిస్ మకాన్ లో ఈ నేలా 27న కేసీఆర్ అధ్యక్షతన జరగనున్న రజతోత్సవ గోడ పత్రికను సతీష్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రైతు బంధు లేక, సమయానికి పింఛన్లు ఇవ్వక అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వము చేసిన అభివృద్ధి పనులే నేడు కనిపిస్తున్నాయన్నారు.ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభకు శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.



**వేడుక :** పంచమవేద నాట్య నిలయం 23 వ వార్షికోత్సవం రవీంద్ర భారతిలో ఘనంగా జరిగింది.గురు ఆర్. కనక దుర్గ ఫౌండర్ డైరెక్టర్ ఆధ్వర్యం లో ఈ వేడుక జరిగింది.లంక లక్ష్మీ నారాయణ బింగి నరేందర్ గౌడ్ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :

సూర్య

మంగళవారం
22 ఏప్రిల్ 2025

# మధురానగర్‌లో బ్యాడ్మింటన్ వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం





వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: డివిజన్ పరిధిలోని మధురానగర్ కాలనీలో చిన్నారులకు బ్యాడ్మింటన్ (షటిల్) శిక్షణా శిబిరం సోమవారం ప్రారంభమైంది. వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా కాలనీకి చెందిన 13 సంవత్సరాల లోపు చిన్నారులకు ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని మధురానగర్ సంక్షేమ సమితి నేతలు ప్రారంభించారు. శిబిరం ప్రారంభోత్సవంలో భాగంగా అసోసియేషన్ నేతలు కొద్దిసేపు షటిల్ బ్యాడ్మింటన్‌ను ఆట విడుపుగా ఆడి చిన్నారులను ఉత్సాహ పరిచారు. సింగిల్స్‌లో అసోసియేషన్ అధ్యక్షులు ఎం.ప్రతాప్‌ఎడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్‌రావు, డబుల్స్‌లో కార్యవర్గ సభ్యులు సుధాకర్, శ్రీనివాస్ అండ్ హనుమంత్‌రావు, గోపాల్‌రెడ్డి పోటీపడ్డారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోడే సాంబశివరావు మాట్లాడుతూ ప్రతియేటా తాము వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా కాలనీ చిన్నారులకు బ్యాడ్మింటన్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంటామన్నారు. సోమవారం (21వ తేదీ) ప్రారంభమైన ఈ శిబిరం జూన్ 7వ తేదీ వరకు 42 రోజుల పాటు ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. జూన్ 8వ తేదీన శిక్షణా శిబిరం ముగింపు ఉత్సవం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ శిబిరంలో 55 మంది వరకు చిన్నారులకు శిక్షణ ఇస్తారని సాంబశివరావు తెలిపారు. సోమవారం నాటికి 45 మంది పేర్లు నమోదు చేసుకున్నారని వివరించారు. ఈ అవకాశాన్ని కాలనీ వాసులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లలను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. శిబిరం ప్రారంభోత్సవంలో కాలనీ సంక్షేమ సమితి నేతలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# జలమండలి పర్సనల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్



టీజీవో అసోసియేషన్ హైదరాబాద్ అధ్యక్షులు కృాఎష్ణ యాదవ్ అబ్దుల్ ఖాదర్ ను సన్మానం చేశారు హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):జలమండలి పర్సనల్ డైరెక్టర్ గా మహ్మద్ అబ్దుల్ ఖాదర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. సీజీఎం(పి అండ్ ఏ)గా పనిచేస్తున్న ఆయన డైరెక్టర్ (పర్సనల్)గా పదోన్నతి పొందారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆయన ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఎండీ అశోక్ రెడ్డిని ఆయన ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎండీ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ★సన్మానించిన టీజీవో నేతలుజలమండలి డైరెక్టర్ (పర్సనల్ అడ్మినిస్ట్రేషన్)గా పదోన్నది పొందిన సందర్భంగా మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను టీజీఓ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా తరవున అధ్యక్షులు ఎం.బి. కృాఎష్ణ యాదవ్ అబ్దుల్ ఖాదర్ను సన్మానించారు.



ఈ సందర్భంగా కొత్త పదవిలో రాణించాలని, జలమండలికి సేవ చేయుటలో కృా ఎతకృాఎత్యుడవ్వాలని, చేబట్టే ప్రతిపని విజయవంతమవ్వాలని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సహాయ అధ్యక్షులు ఆశన్న, ట్రెజరర్ ఎం.వి. రమణ, జాయింట్ సెక్రటరీ శ్రీరామ్, డాక్టర్ రమేష్, డాక్టర్ కోటాజీ, జాయింట్ సెక్రటరీ డాక్టర్ జె. రవికుమార్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ క్రోత విద్యా సాగర్, డాక్టర్ సునీతా జోషి , ఇతరులు పాల్గొన్నారు.

# స్వరూపారాణి ఆధ్వర్యంలో ఘనంగా ఏ.పి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినోత్సవ వేడుకలు

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టి.డి.పి. గ్రేటర్ మహిళా విభాగం సీనియర్ నాయకురాలు,ప్రముఖ సంఘ సేవకురాలు సి.ఆర్.స్వరూ పారాణి ఆధ్వర్యంలో ఆదివారం టి.డి.పి. అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని,విజయనగర్ కాలనీలో చంద్రబాబునాయుడు జన్మదినోత్స వేడుకలు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సి.ఆర్. స్వరూపారాణి ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,అందరికి కేక్‌ను తినిపించి, జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలియజేశారు. అనంతరం సి.ఆర్.స్వరూపారాణి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఐ.టి.కంపునీలను నగరానికి తీసుకువచ్చి, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీసుకువచ్చిన ఘనత కేవలం నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో జన్మభూమి కార్యక్రమాన్ని శ్రీకారంచుట్టి, రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ఘనతకూడ నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు.



# మొజాంజాహి మార్కెట్‌లో ఘనంగా టి.డి.పి. అధినేత నారా చంద్రబాబునాయుడు జన్మ దినోత్సవ వేడుకలు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః టి.డి.పి. అధినేత,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం మెజంజాహీ మార్కెట్‌లో టి.డి.పి. సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో టి.డి.పి.గోషామహల్ నియోజకవర్గం సమన్వయ కర్త,కె.డి. దినేష్, టి. అనిల్,జైరాజ్ యాదవ్ ,ఆనంద్ సింగ్,వినోద్,సోమ శేఖర్,సంతూసింగ్,డి. గోపాల్‌రావు, నర్సింగ్ ప్రసాద్,రాజు ముదిరాజ్,లడ్డు,సురేందర్‌సింగ్,డ్రా. ప్రేమ్ ప్రకాష్ శర్మ తదితరులు పాల్గొని ప్రత్యేకంగా కేక్‌ను కట్‌చేసి,అందరికి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలో సి.ఎం.గా వ్యవహారిస్తున్న సమయంలో ఏ.పి. సి.ఎం. నారా చంద్రబాబునాయుడు హైదరాబాద్ నగరం రూపురేఖలను మార్చిన ఘనతకూడ నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు.

# పాపాలనుండి విముక్తికి ఏసే రక్షకుడు : సుబ్బలక్ష్మి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఏసే రక్షకడని ఎం. .సుబ్బలక్ష్మి ముషీరాబాద్ తెలిపారు.–క్రైస్తవులు జరుపుకునే ముఖ్యమైన పండుగలు మూడు. లోకరక్షకుడు పుట్టిన రోజు క్రిస్మస్, శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడే, సమాధి నుంచి తిరిగి పునరుత్థానుడిగా వచ్చిన రోజు ఈస్టర్. యేసు క్రీస్తు వారిని శిలువ వేసిన రోజు గుడ్ ఫ్రైడేగా జరుపుకుంటారు. క్రైస్తవులు ఆరోజు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారు. చర్చికి వెళ్ళి ప్రార్ధనలు చేస్తారు. తాము చేసిన పాపాల నుంచి రక్షించమని వేడుకుంటారు. దైవ కుమారుడైన యేసుక్రీస్తు సాధారణ మనిషిగా భూమి మీదకు వచ్చి మనుషులు పడే కష్టాలన్నీ అనుభవించాడు. బైబిల్ ప్రకారం గుడ్ ఫ్రైడే అనేది ఒక విచారకరమైన రోజు. కానీ మానవాళిని పాపాల నుంచి రక్షించడం కోసం ప్రభువైన యేసుక్రీస్తు తన ప్రాణాలను అర్పించిన రోజు. పాపాల నుంచి విముక్తి కలిగించడం కోసం తనని తాను సంతోషంగా త్యాగం చేసుకున్న రోజు. అందుకే ఆ రోజునే మంచి రోజుగా భావిస్తారు. గుడ్ ఫ్రైడే గా పిలుస్తారు. యేసుక్రీస్తు వారు శిలువ మీద ఏడు మాటలు పలికారు. గుడ్ ఫ్రైడే రోజు క్రైస్తవులు ప్రతి ఒక్కరూ ఆ ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటారు. తమని పాపాల నుంచి రక్షించడం కోసం యేసు క్రీస్తు అనుభవించిన బాధను తలుచుకుంటారు.గుడ్ ఫ్రైడే ముందు రోజు రాత్ర యేసు ఏం చేశారంటే?గుడ్ ఫ్రైడే ముందు రోజు తన శిష్యులు అందరికీ యేసుక్రీస్తు ప్రభు రాత్ర భోజనం ఇచ్చారు. మరుసటి రోజు గెత్సెమని తోటలో ప్రార్ధన చేసుకుంటుండగా రోమా సైనికులు వచ్చి యేసుక్రీస్తుని బందీగా చేసుకుంటారు. ఆయన మీద ద్వేషంతో రగిలిపోతారు. యేసుక్రీస్తు అంటే నచ్చని కొందరు వ్యక్తులు ఆయనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పి దుర్భాషలాడుతూ శిలువ వేయాలని గట్టిగా అరుస్తారు. రోమ్ చక్రవర్తి అలాగే శిలువ శిక్ష విధిస్తాడు.గుడ్ ఫ్రైడేను క్రైస్తవులు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. చర్చిల్లో గుడ్ ఫ్రైడేరోజు ప్రార్ధనలు చేస్తారు.
ఏసుక్రీస్తు పునరుత్థానం లేదా.. ఆయన మళ్లీ తిరిగొచ్చారని నమ్ముతూ క్రైస్తవులు నిర్వహించే ఈస్టర్(ఆదివారం) పండుగ రెండు రోజుల ముందు గుడ్ఫ్రైడే వస్తుంది. వీటిని సంతాప దినాలు(లెంట్ డేస్)గా పరిగణిస్తారు. క్రైస్తవ మత విశ్వాసాల ప్రకారం, ఏసుక్రీస్తును దేవుని బిడ్డగా భావిస్తారు. తను ప్రపంచంలో నెలకొన్ని చీకట్లను( పాపాలను ) తొలగించడానికి వచ్చాడని నమ్ముతారు....ఏసు విశిష్టతను సుబ్బలక్ష్మి తెలిపార్రు

# కుమ్మర్‌వాడిలోని అంగన్‌వాడి-2 సెంటర్‌లో ఘనంగా పోషణ్ పక్షం కార్యక్రమం



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఏప్రిల్,8వ తేదినుంచి 22వ తేదివరకు నిర్వహించే పోషణ్ పక్షం కార్యక్రమంలో భాగంగా గోల్కొండ ప్రాజెక్టు సి.డి.పి.ఓ. రేణుకా ఆదేశాలమేరకు సోమవారం జీర్రా సెక్టార్‌లోని కుమ్మర్‌వాడి–2 అంగన్‌వాడి సెంటర్‌లో స్థానిక అంగన్‌వాడి టీచర్ జి. ఉమారాణి ఆధ్వర్యంలో పోషణ్ పక్షం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆరు నెలలు పూర్తి అయిన 9మంది పసి బాలలకు ప్రత్యేకంగా అంగన్‌వాడి టీచర్ ఉమారాణి చేతులమీదుగా పసి పాపలను తల్లి ఒడిలో కూర్చొబెట్టి,పసి పాపలకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా పసి పాపల తల్లులు ప్రత్యేకంగా జిల్లా ఐ.సి.డి.ఎస్. అధికారులకు, అంగన్‌వాడి టీచర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఘనంగా బరిగెల జ్ఞానేశ్వర్ పుట్టిన రోజు వేడుకలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ సీనియర్ నాయకులు, వెంకటగిరి యూత్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ కమిటీ సభ్యులు బరిగెల జ్ఞానేశ్వర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం వెంకటగిరి చౌరస్తాలో ఘనంగా జరిగాయి. స్థానిక వినాయక్ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కమిటీ సభ్యులు పులిరామ్, బడుగు సతీష్, సర్వేశ్వర్, నీలేశ్వర్, పొన్నాల శ్రీనివాస్, కొండ శ్రీనివాస్, పవన్, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్ఞానేశ్వర్‌తో పుట్టినరోజు కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

# గాజులరామారం సర్వేనెంబర్ 354లో ప్రభుత్వ భూములను కాపాడండి



కొంపల్లి, మేజర్‌న్యూస్‌: కుత్బుల్లాపూర్‌లో కబ్జాలకు గురవుతున్న ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతూ సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరీముల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ

**-ఆర్ఐకి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ ఫిర్యాదు**

నాయకులు ఉమామహేష్ మాట్లాడుతూ గతంలో గాజులరామారం సర్వేనెంబర్ 307, 326, 342, 329లలో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాలకు గురైందని, తాజాగా కబ్జాదారులు సర్వేనెంబర్ 354లో ఉన్న 13 ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ రేకుల షీట్లు వేసి కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పత్రికల్లో కథనాలు వస్తున్నా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. వెంటనే ఆ ప్రభుత్వ భూములను కాపాడాలని, లేనట్లైతే జిల్లా కలెక్టర్, హైడ్రా కమిషనర్ల దృష్టికి సీపీఐ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేస్తామని ఉమామహేష్ హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరిముల్లా స్పందిస్తూ కబ్జాదారులకు నోటీసులు పంపించామని, వారి వద్ద ఏవైనా పత్రాలు ఉంటే ఎమ్మార్వో కార్యాలయానికి తీసుకురావాలని హెచ్చరించడం ఆర్ఐ జరిగిందని పేర్కొన్నారు. కచ్చితంగా ప్రభుత్వ భూములను కాపాడుతామని ఆర్ఐ సీపీఐ నాయకులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు జంబు, ప్రభాకర్, వెంకటేష్, ఆదిత్య, కార్మికులు పాల్గొన్నారు.

# హస్తినాపురం డివిజన్ అభివృద్ధి నా లక్ష్యం

**- కాంగ్రెస్ ప్రభుత్వం చొరవతోనే డివిజన్ అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు - కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్**

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :కాలనీలలో చేపట్టే అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సరిత గతిన పూర్తి చేయాలని జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భాను సుజాత నాయక్ సూచించారు. డివిజన్ పరిధిలోని రెడ్డి కాలనీలో 15 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులను సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హస్తినాపురం డివిజన్ అభివృద్ధి తన లక్ష్యమని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొట్లాది రూపాయలు మంజూరు చేయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. కాలనీలో ఎక్కడ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో కాలనీవాసులు భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు దేరంగుల కృష్ణ, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కృత్రిమ మేధస్సుతో కలుపుతీసే యంత్రం

**స్వయంప్రతిపత్తి రోబోట్ ను ఆవిష్కరించిన గీతం బీటెక్ చివరి ఏడాది విద్యార్థిని అమూల్య**



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆధునిక వ్యవసాయాన్ని విప్లవాత్మకంగా మార్చ డానికి రూపొం దించిన కృత్రిమ మేధస్సు (ఏఐ)తో కూడిన స్వయం ప్రతిపత్తి కలుపు తీసే రోబోట్ ను గీతం బీటెక్ చివరి ఏడాది విద్యార్థి సి.అమూల్య, ఆమె బృంద సభ్యులు అభివృద్ధి చేశారు. స్మార్ట్ ఫార్మింగ్ కోసం ఏఐ-శక్తితో కూడిన స్వయంప్రతిపత్తి కలుపు తీసే రోబోట్ అనే వారి క్యాప్ స్టోన్ (ముగింపు) ప్రాజెక్టులో భాగంగా, ఈ బృందం పంటలకు హాని కలిగించకుండా కలుపు మొక్కలను గుర్తించి తొలగించగల రోబోటిక్ పరిష్కారాన్ని రూపొందించింది. ఈ అత్యాధునిక వ్యవస్థ హానికరమైన కలుపు మందులపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా మానవీయ శ్రమను గణనీయంగా తగ్గించి, పర్యావరణ స్పృహతో కూడిన వ్యవసాయ పద్ధతులను సూచిస్తోంది.

టెన్సార్ ఫ్లో లైట్ ద్వారా అమలుచేసి, రాస్ బెర్రీ పై4లో అనుసంధానించిన తేలికైన సీఎన్ఎన్ మోడల్ ను ఉపయోగించి కలుపు మొక్కలను గుర్తించి తొలగించే స్వయంప్రతిపత్తి రోబోట్ ను తమ బృందం అభివృద్ధి చేసినట్టు అమూల్య వివరించారు. జీపీఐవో ద్వారా వాస్తవ-సమయ ప్లాంట్ వర్గీకరణ, మోటార్ నియంత్రణను తమ వ్యవస్థ నిర్వహిస్తుందన్నారు. వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, అందుబాటులోకి తీసుకురావడమే తమ అంతిమ లక్ష్యమని అమూల్య స్పష్టీకరించారు. ఈ ప్రాజెక్టును మరింత మెరుగుపరస్తూ, జీపీఎస్ సాయంతో, సౌరశక్తితో పనిచేసేలా, మరిన్ని పంట రకాలు, ప్రాంతీయ వైవిధ్యాలకు మద్దతు ఇవ్వడానికి డేటాసెట్ విస్తరణ చేపట్టాన్నారు. ఈ వ్యవసాయ ఆవిష్కరణతో పాటు, మరొక అధిక ప్రభావ ప్రాజెక్టును కూడా



పూర్తిచేసినట్టు అమూల్య వెల్లడించారు. ఈ ప్రాజెక్టు వివిధ ఎలక్ట్రానిక్ సిస్టమ్ లకు అవసరమైన వరుస ఉజ్జాయింపు రిజిస్టర్ (ఎస్ఏఆర్) అనలాగ్-టు-డిజిటల్ కన్వర్టర్ లలో సిగ్నల్ విశ్వసనీయతను మెరుగుపరచడంపై దృష్టి సారించినట్టు అమూల్య తెలిపారు. ఈ ప్రాజెక్టుకు మార్గదర్శనం చేసిన ఈఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్. ప్రవీణ్ కుమార్, తన బృంద సభ్యులు కె.మణికంఠ, శివ ధనుష్ ముసునూరిలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రాజెక్టులు కృత్రిమ మేధస్సు, ఎంబెడెడ్ సిస్టమ్, డిజిటల్ సిగ్నల్ ప్రాసెసింగ్ వంటి వాటిపై అవగాహనను మరింతగా పెంచుకోవడానికి తమకు అవకాశం కల్పించాయన్నారు.

అమూల్య, ఆమె బృందం సాధించిన విజయాలను గీతం నాయకత్వం-హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి.మాధవి తదితరులు విద్యార్థుల ఆవిష్కరణ, శ్రేష్ఠతలను ప్రశంసించారు.

# మలిశెట్టి సాహితీ సభ

- మలిశెట్టి సీతారామ్ స్మారక సాహిత్య
- పురస్కారాన్ని ప్రముఖ కవి కథా రచయిత



రవీంద్రభారతి మేజర్ న్యూస్ :జుజ్జూరి వేణుకు ప్రముఖ సినీ దర్శకులు అంకురం ఫేమ్ ఉమామహేశ్వరరావు , ఎమ్మెస్సార్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు మలిశెట్టి శ్యాంప్రసాద్ అందించారు. రవీంద్రభారతిలో జరిగిన సాహిత్య కార్యక్రమంలో మూడు పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. ప్రముఖ రచయితలు వాడ్రేవు చిన వీరభద్రుడు, యాకూబ్, విశ్వరుషి వాసిలి వసంత కుమార్,కె.పి అశోక్ కుమార్, వి రాజా రాం మోహన్ రావు, దర్శకులు ఉమామహేశ్వరరావు, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత రమేష్ కార్తీక్ నాయక్, ప్రముఖ జర్నలిస్ట్, సాహితీవేత్త తాడి ప్రకాష్, నందిగం కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎమ్మెస్సార్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జాతీయస్థాయిలో నిర్వహించిన కథల పోటీలో బహుమతి పొందిన కథలతో 'కథా ప్రపంచం 2024' కథా సంకలనాన్ని వాడ్రేవు చిన వీరభద్రుడు , జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి నవల 'సాక్షాత్కారం'ను వాసిలి వసంత కుమార్, పలమనేరు బాలాజీ 'లోపలేదో కదులుతున్నట్టు' కవితా సంపుటిని సినీ దర్శకులు ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఎమ్వీ రామిరెడ్డి, వేమూరి సత్యనారాయణ, రోహిణి వంజారి, గండికోట వారిజ,నళిని ఎర్ర, సమ్మెట ఉమాదేవి, స్కై బాబా, ఆర్టిస్ట్ అన్వర్, ఆశారాజు, రవి శేఖర్ రెడ్డి, ఎమ్మెస్ నాయుడు, పాల కోడేటి సత్యనారాయణ, పి. శ్రీనివాస గౌడ్, ఎస్వీ కృష్ణ, సంహితా నాయుడు,చీకోలు సుందరయ్య, ఆర్టీసీ జి.శ్రీనివాస, గడియారం విజయసారథి, సుజనా సుధాకర్, తదితర రచయితలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## చిరెక్ ఇంటర్నేషనల్‌లో 'స్పార్క్' ఘనంగా మెగా ఫెస్టివల్



ఖైరతాబాద్ మెజార్ న్యూస్ :చిరెక్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన 'స్పార్క్ మెగా ఆర్ట్, డిజైన్ %డ% సైన్స్ ఫెస్టివల్' రెండు రోజుల పాటు అట్టహాసంగా జరిగింది. ఏప్రిల్ 19, 20 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, కళాకారులు, శాస్త్రవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.విద్యార్థులు రూపొందించిన నూతన ఆవిష్కరణలు, మ్యాజిక్ షోలు, టాలెంట్ ప్రదర్శనలు ప్రతి ఒక్కరిని ఆకట్టుకున్నాయి. అభ్యాసం-వినోదం కలయికలో సైంటిఫిక్ ఆర్ట్,జైన్‌ను ప్రదర్శిస్తూ ఫెస్టివల్ ఎంతో వినూత్నంగా సాగింది.ఇంటరాక్టివ్ రోబోటిక్స్ వర్క్‌షాప్‌లు, పెయింటింగ్ స్టైల్స్, బంకమట్టి, కుండల కళ, డిజిటల్ ఆర్ట్ షోకేసులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే సాకర్, షూటింగ్, విలువిద్య వర్క్‌షాప్‌లు విద్యార్థులకు ప్రత్యేక అనుభూతిని అందించాయి.ఈ సందర్భంగా చిరెక్ ఇంటర్నేషనల్ క్యాంపస్ ప్రిన్సిపాల్ శాంచితా రాహా మాట్లాడుతూ, "స్పార్క్ వంటి వేదికలు విద్యార్థుల్లో ఉత్సుకత, సృజనాత్మకత మరియు సహకారాన్ని పెంపొందించేందుకు తోడ్పడతాయి," అని తెలిపారు.స్కూల్ సీఈవో డాక్టర్ పీటర్ మెక్‌లాఫ్లిన్ మాట్లాడుతూ, "స్పార్క్ అనేది సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, ఆర్ట్, డిజైన్, మ్యాథ్స్ ( ఆవిరి ) అంశాల సమ్మేళనంగా శాస్త్రీయ విజ్ఞానానికి వేదిక" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి నగరంలోని పలు విద్యాసంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, విద్యార్థులు ఈ ఫెస్టివల్‌ను సందర్శించి, ఫలప్రదంగా నిలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగాన్ని ప్రతిక్షణం ప్రజల కోసం వాడాలి

## నూతన ఇంజనీర్లకు ఈఎస్సిఐ డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పిలుపు

### టీఎస్సీఐలో అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజుల శిక్షణ తరగతులు







హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): ఇంజనీరింగ్ సబ్జెక్టు ఒక నిత్య నూతనం. ఆదిమ కాలంలోనే ఆహారం కోసం జంతువులను వేటాడే బల్లెము నుండి గొడ్డళ్లు, కొడవళ్లు, కత్తులు, బాణాల తయారీ నుండి నేటి ఆర్టిఫిషల్ టెక్నాలజీ దాకా ఇంజనీరింగ్ లో అద్భుతమైన ప్రయోగాలు వచ్చాయి. ఇంకా వస్తున్నాయి. అంతులేని ఈ టెక్నాలజీ వెనుక అపారమైన మేధస్సు కలిగిన ఇంజనీర్లు వున్నారు. సివిల్ ఇంజనీరింగ్ ఒక్కటే కాదు.. ఏరో స్పేస్ ఇంజనీరింగ్, మెరైన్, మెకానికల్, మైనింగ్, ప్రొడక్షన్, కంప్యూటర్, ఎలెక్ట్రా నిక్స్, ఎలక్ట్రికల్ లాంటి సుమారు 15 రకాల ఇంజనీరింగ్ సబ్జక్ట్స్ ల్లో ఏ సబ్జెక్టు చూసినా అంతులేని ప్రగతిని మనం చూస్తున్నాం. ప్రపంచ ప్రగతికి ఇవి బాటలు వేస్తు న్నాయ న్నారు ఇంజనీ రింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండి యా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు.జి. హెచ్ ఎం.సి లో నూతనంగా నియమిం చబడి వివిధ సర్కిళ్లలో పనిచేస్తు న్న అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లకు మొదటి బ్యాచ్ కింద ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని డాక్టర్ రామేశ్వర్ రావు సోమవారం జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కాలేజ్ లోని ఎన్విరాన్ మెంట్ డివిజన్, సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి గవర్నెన్స్, ఆపరేషనల్ ఫ్రేమ్ వర్క్, స్ట్రక్చర్, రెగ్యులేషన్స్, మున్సిపల్ బడ్జెటింగ్, ఫైనాన్సియల్ మేనేజిమెంట్, అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్, అర్బన్ ప్లానింగ్ డెవలప్ మెంట్, పర్సనాలిటీ డెవలప్ మెంట్ తదితరవాటిల్లో సీనియర్ అధికారులచే శిక్షణ ఇస్తారు. ఈ సందర్భంగా రామేశ్వర్ రావు మాట్లాడుతూ... ఎంతో అదృష్టముంటేగానీ ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని, ఇంతటి గొప్ప అవకాశాన్ని సర్వీస్ లో వున్నప్రతి క్షణం సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి క్షణం ప్రజలకు సేవ చేస్తున్నాననే గొప్ప భావనతో పని చేస్తే ప్రజల్లో మంచి పేరు ఉంటుందని ప్రభుత్వంలో కూడా మంచి గుర్తింపు వస్తుందన్నారు. సమావేశంలో సీనియర్ ఫ్యాకల్టీలు కె. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ నరేష్, నాగమల్లేశ్వర రావు పాటుగా బ్యాచ్ 1 చెందిన 30 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు. వచ్చే వారం నుండి మరొక బ్యాచ్ తో విడతల వారీగా నాలుగైదు బ్యాచులుంటాయని ఆర్గనైజర్ డాక్టర్ నరేష్ తెలిపారు

# సంగీతంలో ఒకే కుటుంబంలోని ముగ్గురికి గిన్నిస్ బుక్‌లో స్థానం




హైదరాబాద్, మేజర్‌న్యూస్: 18 దేశాలకు చెందిన కీబోర్డ్ సంగీత కళాకారులు పాల్గొన్న కార్యక్రమములో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురికి అరుదైన గౌరవం దకింది. హైదరాబాద్ కేపిహెచ్‌బికి కాలనీలో నివాసం ఉంటున్న లలితకుమారి తన ఇద్దరు చిన్నారులు 8సం ల మేడిది లీషాప్రజ్ఞ, 5సం ల మేడిది అభిజ్ఞలతో కలసి గిన్నిస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డులో స్థానం సంపాందించారు. అతి చిన్న వయసులో ఈ రికార్డు నెలకొల్పినందుకుగాను తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్,వ్యవసాయం,సహకార మార్కెటింగ్ చేనేత వస్త్రాల శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిన్నారులను, తల్లితండ్రులను అభినందించారు.డిసెంబర్ 1, 2024న గిన్నీస్ బుక్ ఆఫ్ ది వరల్డ్ రికార్డ్సను సృష్టించడానికి హాల్లేల్ మ్యూజిక్ స్కూల్ విద్యార్థులతో కలిసి గంట వ్యవధిలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వీడియోలను అప్‌లోడ్ చేయగా,లండన్‌లోని గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అధినేత మిస్టర్ రిచర్డ్ స్టన్నింగ్ సంగీత కళాకారులను విజేతలనుగా ప్రకటించి, డిసెంబర్ 9, 2024న లండన్ నుండి జూమ్ మీటింగ్ ద్వారా వారిని అభినందించారు. ఏప్రిల్ 14,2025న సోమవారం వారికి హైదరాబాద్‌లోని మణికొండలో జరిగిన వేడుకలలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధి ఆనంద్ రాజేంద్రన్ హాలెల్ మ్యూజిక్ స్కూల్ వ్యవస్థాపకులు అగస్టీన్ దండింగి సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు. ఈ విజయం గురించి చిన్నారులు మాట్లాడుతూ... మా తల్లి మాకు నేర్పించడం ద్వారానే ఈ విజయం సాధించామన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రజావాణిలో వచ్చి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి జోన్ వ్యాప్తంగా సోమవారం ప్రజావాణి కార్యక్రమం కొనసాగింది. జోనల్ కార్యాలయం తోపాటు శేరిలింగంపల్లి ,చందానగర్ ,యూసుఫ్ గూడా ,పటాన్చెరు సర్కిల్లో అధికారులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కాగా మొత్తం 27 వినతులు అధికారులకు అందాయి .ఇందులో జోన్ కార్యాలయంలో 8, శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో 11, యూసఫ్ గూడ సర్కిల్ కార్యాలయంలో 5 ,చందానగర్ సర్కిల్ కార్యాలయంలో 3 చొప్పున వినతులు వచ్చాయి. ఇందులో పట్టణ ప్రణాళిక, పన్ను విభాగం, ఇంజనీరింగ్ కు సంబంధించిన సమస్యలను ప్రజలు వినతిపత్రం రూపంలో అందించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే వినతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .అత్యంత ప్రాధాన్యత గా భావించి క్షేత్రస్థాయి పరిశీలన యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన తీసుకున్న చర్యలను తిరిగి ప్రజలకు నివేదించాలని జోనల్ కమిషనర్ సూచించారు.

## బీజేపీ బౌద్ధనగర్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: డివిజన్ బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ అధ్యక్షతన బీజేపీ మహంకాళి జిల్లా కార్యదర్శి రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డివిజన్‌కు సంబంధించిన సంస్థాగత విషయాలు అదేవిధంగా డివిజన్ అన్ని మోర్చాల యొక్క కమిటీలను ఏర్పాటు చేయవలసిందిగా దీనికి సంబంధించిన ముఖ్య నాయకుల యొక్కపేర్లను రామిరెడ్డికి అందజేయడం జరిగిందని అందులో పొందపరచిన పేర్లలోని వారిని బీజేపీ మరియు అన్ని అనుబంధ సంస్థలకు నియమించుకోవడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి రామిరెడ్డి వివరించారు. సమావేశంలో నేతి నారాయణ, మద్దెర్ల శ్యామ్ సుందర్, దత్తు, వి.ఎస్. రాజు, హనుమంతు, కొమురయ్య, చైతన్య, సంతప్, లడ్డు, అశోక్, సత్యనారాయణ, అమరావతి, సుశీల, డి. రాజు, బాలయ్య తదితర నాయకులు పాల్గొనడం జరిగినదని బీజేపీ అధ్యక్షులు సాయి ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## బాక్స్ డ్రైనేజీ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ నాయకులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఆర్టీసీ కాలనీ సెకండ్ బస్టాండ్ వద్ద ప్రారంభమైన బాక్స్ డ్రైనేజీ పనులను బీఆర్ఎస్ నాయకులు పరిశీలిం చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మైనారిటీ సెల్ మల్కాజిగిరి ప్రధాన కార్యదర్శి హబీబు ద్దీన్ మాట్లాడుతూ...ఈ పనులకు ఈ నెల 8 వ తేదీన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శంకు స్థాపన చేశారని చెప్పారు. ఎట్టకేలకు తమ కాలనీలో సోమవారం బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఈ సందర్భం గా వారు మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డికి, గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ లకు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు షౌకత్, మహ్మద్ షరీఫ్, యూనస్, మహేష్ రెడ్డి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు

## కవనం నా ఊపిరి – కవిత్వం ఆవిష్కరణ




రవీంద్రభారతి మేజర్ న్యూస్ :న్యాయవాది సూగూరు కిషన్ రావు రచించిన కవనం నా ఊపిరి –కవిత్వం పుస్తక ఆవిష్కరణ రవీంద్ర భారతి లో జరిగింది.హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కే.లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారుతెలుగు భాషకు పూర్వ వైభవం రావాలన్నారు.సీనియర్ సిటిజన్స్ ను కాపాడుకోవాలన్నారు.డ్రంకెన్ డ్రైవ్ ప్రమాధాకరమన్నారు.మానవ సంబంధాలు దెబ్బ తిన్నాయన్నారు.సహజంగా చేయాల్సిన మంచికోసం కోర్టులో చట్టాలు చేయాల్సి వస్తుందని న్యాయమూర్తి లక్ష్మణ్ పేర్కొన్నారు చైతన్య దుందుభి కవిత్వం రాసాక 40 ఏళ్ళ విరామంతో కవి కొత్త కవిత్వాన్ని రాయడం అభినందనీయమన్నారు. వీసీ ఆచార్యనిత్యానందారావు ఆచార్య ఎస్ వీ రామారావు ఓలేటి పార్వతీసం విజయ రామారావు సత్కాలా భారతి సత్య నారాయణ పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బీఆర్

# అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

## మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశలను కొన సాగిద్దామని మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సోమవారం రాత్ర నేరేడ్ మెట్ లో నిర్వహించిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవా ల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్య క్రమం లో ఆయన, మాజీ ఎంపీ మునిస్వామితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ..పార్లమెంట్లో ప్రతినిత్యం కాంగ్రెస్ వాళ్ల చేతుల్లో రాజ్యాంగ ప్రతులు కనిపిస్తున్నాయి. బిజెపి, నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని మారుస్తారని, దాన్ని కాపాడటానికి అని పదేపదే చెప్పారు. ఇది దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది. రాజ్యాంగాన్ని అపహస్యం చేసింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. కాంగ్రెస్ స్వార్థం రాజకీయాల కోసం అనేకసార్లు సవరణలు చేశారు. ప్రపంచం గొప్ప మేధావిగా కీర్తించిన అంబేద్కర్ ని అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇది ఎవరో కాదు అంబేద్కర్ గారి ఆత్మ కథలో ఆయనే చెప్పార న్నారు. అస్పృశ్యత అంటరానితనం నన్ను ఎంతగా బాధించిందో, నా ఓటమికి కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నం, నన్ను అవమానించిన పద్ధతి, పార్లమెంటులో అడుగు పెట్టకుండా చేసిన కుట్ర ఎక్కువ బాధించిందని అంబేద్కర్ స్వయంగా చెప్పిన ట్టుగా మన చరిత్ర చెబుతుందన్నారు. ఈ దేశంలో ఉన్న ఆకలిని, అంటరానితనాన్ని, అస్పృశ్యతను అర్థం చేసుకున్న బిడ్డనే కాకుండా, ప్రపంచంలో ఉన్న వివిధ దేశాల రాజ్యాంగాలలోని మంచి విషయాలను సేక రించి అహో రాతలు కష్టపడి గొప్ప రాజ్యాం గాన్ని తయారు చేశారు. సమస్త సంపదలు దేశ ప్రజల అవసరాలను ఆకలిని తీర్చే విధం గా ఉండాలి. డెవలప్మెంట్ విత్ ఈక్వల్ డిస్ట్రిబ్యూషన్ అని ప్రవర్తించిన మహానాయ కుడు బాబాసాహెబ్ అంబేద్కర్. 77 ఏళ్ల తర్వాత కూడా ప్రపంచంలో గొప్ప ప్రజాస్వా మ్య వ్యవస్థ భారత్ కి ఉంది అనడానికి అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే కారణ మన్నారు. 140 కోట్ల జనాభా ఎన్ని వైవిధ్యా లు సంస్కృతులు సాంప్రదాయాలు కలిగి ఫెడరల్ వ్యవస్థ ఉన్న దేశం మన దేశం చెక్కు చెదరకుండా కలిసి ఉండటానికి పునాది వేసి న నాయకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని తెలిపారు. చైనాలో ప్రజాస్వామ్య హక్కు లు లేవు.నియంతృత్వ ప్రభుత్వం కొనసాగుతుం దని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ 80 రాజ్యాంగ సవరణలు చేసింది.ఈ సవరణలో అత్యంత దుర్మార్గమైనది 42వ సవరణ. అంబేద్కర్ ప్రవచించిన మూల సూత్రాలు లేకుండా చేసింది. వాక్ స్వాతంత్ర్యాన్ని, పత్రిక స్వేచ్ఛను అణిచివేసిన చీకటి అధ్యాయమే ఎమర్జెన్సీ. అన్నిటికీ అణచివేసి ప్రజాస్వామ్యాన్ని చరబట్టింది ఇందిర హయంలోని కాంగ్రెస్ పార్టీ. ఎమర్జెన్సీ తరువాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు భూస్థాపితం చేశారు. 356 ను దుర్వినియోగం చేసి.. తనకు నచ్చ కపోతే రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చివేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. కాంగ్రెస్ పాలన స్కాములమయం. బోఫోర్స్ 2జీ కోల్ స్కా ములతో దోపిడీ చేసింది. సొంత మంత్రులే జైలుకు వెళ్లారు. ప్రజాస్వామ్యం పట్ల అస హ్యం కలిగించారు. ప్రభుత్వం నాయకులంటే స్వార్థం తప్ప ధర్మం లేదు అనే భావన ఏర్ప డేలా చేసింది కాంగ్రెస్ పార్టీ. అలాంటివారు భారతీయ జనతా పార్టీని పట్టుకొని నియం తృత్వం వైపు తీసుకుపోతున్నారన్నారు. రాజ్యాంగం మారుస్తుందని అబద్ధపు ప్రచారం చేస్తు న్నారని తెలిపారు. శ్యామ ప్రసాద్ ముఖర్జీ దేశం కోసం ప్రాణాలు కోల్పోయారు. ఉపాధ్యాయ రాసుకున్న విషయాలను సంపూర్ణంగా ఆచరించి చూపిస్తున్న నాయ కుడు నరేంద్ర మోడీ అన్నారు. 2019, 2024 ఎన్నికల మ్యానిఫెస్టోలో మాత్రమే కాదు వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే విధానంను 1980 భారతీయ జనతా పార్టీ ఏర్పడినప్పుడు ఈ మేనిఫెస్టోలో పెట్టారు. ఒకే దేశం ఒకే చట్టం ఒకే దేశం ఒకే ఎన్నిక మా విధానమన్నారు. భారతదేశం స్వతంత్రం వచ్చిన తర్వాత మొదటి నాలుగు ఎన్నికలు పార్లమెంట్ కి అసెంబ్లీకి ఒకేసారి జరిగాయి. దేశం కోసం దేశ భవిష్యత్తు కోసం ఆలోచిస్తున్న, ఆలోచిం చిన పార్టీ బిజెపి అని చెప్పారు. 21 వేల మందిని కలిసి..45 పార్టీలలో 32 పార్టీలు అనుకూలంగా ఓటు వేసి 80% జాతి వన్నేషన్ వన్ ఎలక్షన్ కోసం ఆలోచన చేస్తుందని రిపోర్టు ఇచ్చిన మహనీయుడు రామ్ నాథ్ కోవింద్. దాన్ని ఆచరణలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు మోడీ.దానిని ఆపగ లిగే సత్తా ఎవరికీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తన స్వార్థం కోసం అధికారమే పరమాధిక పనిచేసే పార్టీ. ఎలక్షన్ ఓరియెంటెడ్ ఆలోచ నలు..పవర్ ఓరియెంటెడ్ ఆలోచ నలు తప్ప పీపుల్ ఓరియెం టెడ్ ఆలోచనలు లేని పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అనేక పార్టీలో కుటుం బ పార్టీలు మాత్రమే. బీఆర్ఎస్ కుటుంబ పార్టీ. ఎంఐఎం పార్టీ కుటుంబ పార్టీ. కాంగ్రెస్ కుటుంబ పార్టీ. కానీ ప్రజల పార్టీగా ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ. ఫ్లాట్ ఫాం మీద చాయ్ అమ్ముకునే ఒక మామూ లు బిడ్డను ప్రధానమంత్రిని చేసిన పార్టీ బిజెపి అన్నారు. నరేంద్ర మోడీ వచ్చిన 11 ఏళ్లలో ఈ జాతి తలదించుకుని సందర్భం ఎక్కడన్నా ఉందా... ? అని ప్రశ్నించారు. ఎక్కడైనా ఒక స్కాం జరిగిందా... ? మోడీ ఇలానే కొనసాగితే స్వార్థ రాజకీయ పార్టీలకు ప్రమాద మని, ఆయన అంటేనే భయపడు తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ అమెరికా పోయి దేశ ప్రతిష్టను తీస్తున్నారు. దేశంలో ఎన్నికల మీద ప్రజలమీద ప్రజా స్వామ్యం మీద నమ్మకం లేదు. రాజ్యాంగం మీద ఎన్నికల కమిషన్ మీద ప్రజాస్వామ్య మీద ప్రజల మీద నమ్మకం లేదు. మీ చేష్టలు, చిల్లర పనులు చూసి మీరేనా మమ్మల్ని పాలించిందని సిగ్గుతో తలదించుకుంటున్నా రన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కు 'భారతరత్న' స్వాతంత్రం వచ్చినప్పుడు ఇవ్వాలి. కానీ కాంగ్రెస్ ఇవ్వకపోతే వీపీ సిం గ్ ప్రధానమంత్రి అయిన తర్వాత ప్రపం చ మేధావుల లో గొప్పవాడు అని భారతరత్న ఇచ్చి సత్కరించారని తెలిపారు. వాజ్ పేయ్ ప్రధానమంత్రి ఆయన తర్వాత ఆయన ఫోటోను పార్లమెంట్లో పెట్టించారని చెప్పారు. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత పంచతీర్థాల ను తీర్చిదిద్దారు. ఢిల్లీలో అంబేద్కర్ స్టడీ సెంటర్ ను చూస్తే గర్వం కలుగుతుందన్నా రు. బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు సజీవంగా ఉంచుతున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఖతం అవుతున్న పార్టీ.అంతరించి పోతున్న పార్టీ అన్నారు. బిజెపి దేశంలోనే అతి గొప్ప ప్రజాస్వామ్య పార్టీగా ప్రపంచంలోనే భరత జాతి ఆత్మగౌరవాన్ని ఎగురవేసిన నాయకు డు నరేంద్ర మోడీ అన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ను తీర్చిదిద్దుతున్న నాయకు డు నరేంద్ర మోడీ అని తెలిపారు.దీనికి కారణం భారత రాజ్యాంగం, అంబేద్కర్ అన్నారు. కాబట్టి ఆయన జయంతి ఉత్సవా లను ప్రతి బస్తీలో, ప్రతి గ్రామంలో నిర్వహిస్తు న్నామని తెలిపారు. ప్రపంచంలో ఇన్ని విగ్ర హాలున్న మహనీయుడు ఇంకొకరు లేరన్నా రు. ఆయనను స్మరించుకోవటం, గౌరవించు కోవడం అంటే మన జాతిని, మన ప్రజాస్వా మ్యాన్ని గౌరవించుకో వడమేనన్నారు.రేపటి తరాలకు స్ఫూర్తిని అందించడమని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షుల మల్లారెడ్డి, మాజీ ఎమ్మె ల్యేలు శ్రీధర్, సుభాష్ రెడ్డి, ఆచారీ, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తాడురి శ్రీనివాస్, కొప్పు భాష, శిల్పారెడ్డి, గీతమూర్తి తదితరు లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ మర్యాద పూర్వక భేటీ



సోమాజిగూడ/మేజర్ న్యూస్: బీఆర్ఎస్ లీగల్ సెల్కు చెందిన ప్రముఖ న్యాయవాది జక్కుల లక్ష్మణ్ సోమవారం మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జక్కుల లక్ష్మణ్ పార్టీ కి చేస్తున్న సేవలను హరీష్ రావు కొనియాడారు.భేటీ సందర్భంగా జక్కుల లక్ష్మణ్ ఈ నెల 27వ తేదీన జరగనున్న బీఆర్ఎస్ బహిరంగ సభ విజయవంతం కావాలని అభిలషించారు. సభ ఏర్పాట్లు, కార్యకర్తల సమీకరణపై కూడా సంభాషణ జరిపారు.పార్టీ బలోపేతానికి న్యాయ రంగం ప్రముఖ పాత్ర పోషిస్తుందని లక్ష్మణ్ తెలిపారు.

## అచేతనంగా పడిపోయిన గుర్తు తెలియని వ్యక్తి మృతి



సోమాజిగూడ / మేజర్ న్యూస్ :2. నగరంలోని మోతీనగర్లో ఓ గుర్తు తెలియని వ్యక్తి అచేతనంగా పడి పోవడముతో కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఆయన్ని హాస్పిటల్కు తరలించినా, ప్రాణాలను కాపాడలేకపోయారు. వివరాల్లోకి వెళితే సోమవారం ఉదయం సుమారు 09:30 గంటల సమయంలో మోతీనగర్లోని స్నేహపురి కాలనీలో కమాన్ దగ్గర ఉన్న షెటర్స్ ముందే 40-50 సంవత్సరాల వయస్సు గల ఓ మగ వ్యక్తి కదలలేని స్థితిలో ఉన్నాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే డయల్ 100కు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకోగా, 108 అంబులెన్స్ సిబ్బంది అతన్ని వెంటనే సనత్నగర్ పోలీస్ స్టేషన్కు తరలించారు. అక్కడి నుంచి పోలీస్ ఎస్కార్ట్తో గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు తెలియని కారణంగా, పోలీసులు అతని గుర్తింపును నిర్ధారించే ప్రయత్నాల్లో ఉన్నారు. సదరు వ్యక్తి గురించి ఏవైనా సమాచారం ఉన్నవారు సనత్నగర్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## క్రీడాకారులను ప్రోత్సహించాలి
## అర్జున్ పటేల్ గౌడ్




అమీర్ పేట,మేజర్ న్యూస్:స్థోమత కలిగిన వారు యువ క్రీడాకారులకు అండగా నిలిచి వారిని ప్రోత్సహించాలని ఏషియన్ గేమ్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్,సాయిబాబానగర్ అధ్యక్షుడు కొత్తపల్లి అర్జున్ పటేల్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్-2025లో సబ్ జూనియర్ కేటగిరీ స్ట్రాంగ్ మ్యాన్ విభాగంలో బంగారు పతకం సాధించిన కె.వాసు,స్ట్రాంగ్ మ్యన్ వుమెన్ విభాగంలో బంగారు పథకం సాధించిన వైశావి రెడ్డిలను ఆయన అభినందించారు.ఇరువురు విజేతలకు క్యాష్ ప్రైజ్ ను అందించి సత్కరించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చాంపియన్ షిప్ నిర్వాహకులు కె.దయానంద్ రెడ్డి,టి.కౌశిక్,ఇతర క్రీడాకారులు ఉన్నారు.

## తెలంగాణలో తన మార్కెట్ వాటాను పెంచే లక్ష్యంతో కే 2 జెనాక్స్ వేగంగా విస్తరిస్తోంది

Kay2
XENOX
THE INTELLIGENT STEEL

ఖైరతాబాద్ మేజర్ న్యూస్: దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలివైన ఉక్కు దండలు తయారీ సంస్థ కే రెండు జెనాక్స్, తెలంగాణ రాష్ట్రంలో తన ఉనికిని మరింత బలోపేతం చేయాలని సంకల్పించింది. రాష్ట్రవ్యాప్తంగా పెరుగుతున్న ఉక్కు ఉత్పత్తుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, సంస్థ వచ్చే సంవత్సరం లోపు తన ఉత్పత్తి సామర్థ్యాన్ని ఇరవై శాతం మేర పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.తన పంపిణీదారుల వలయాన్ని విస్తరించేందుకు కే రెండు జెనాక్స్ రాష్ట్రంలో మాసన్ సమావేశాలు, నిర్మాణదారుల సమావేశాలు, అలాగే 'నిర్మాణానికి విశ్వాసం' అనే ప్రత్యేక కార్యక్రమం ద్వారా మార్కెట్ విస్తరణకు కృషి చేస్తోంది.కంపెనీ నిర్వాహకుడు సునీల్ అగర్వాల్ మాట్లాడుతూ, "కే రెండు జెనాక్స్ ఉక్కు దండలు ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా రూపొందించబడి ఉన్నాయి. ఇవి ఇప్పటికే దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో గణనీయంగా ప్రవేశించి, కొత్త ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధితో తెలంగాణా రాష్ట్రం మాకు అత్యంత ప్రాధాన్యత గల మార్కెట్. రాష్ట్రంలో ఉన్నత నాణ్యత గల ముడిసరకులపై పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు మా విస్తరణ వ్యూహాన్ని ప్రకటించడం ఆనందంగా ఉంది" అన్నారు.కే రెండు జెనాక్స్, కే రెండు ఉక్కు దండల ప్రీమియం బ్రాండ్. ఇది ఆరు ముఖాల నమూనాలో ఉండే ప్రత్యేకమైన పొరల నిర్మాణంతో, కాంక్రీటుకు బలమైన బంధాన్ని కలిగిస్తుంది. ఇది భూకంప ప్రభావం ఉన్న ప్రాంతాల్లో నిర్మాణానికి అత్యంత అనువైనదిగా నిలుస్తుంది. ఏడు వందల ఇరవై అంగుళాల లోపలి కోణాలు, దృఢమైన బంధాన్ని కలిగించి, అధిక ఒత్తిడిని తట్టుకునేలా చేస్తాయి. దీనివల్ల నిర్మాణంలో నాణ్యతకు ఎలాంటి రాజీ ఉండదు.తెలివైన ఉక్కుగా ప్రసిద్ధి చెందిన ఈ ఉత్పత్తి ప్రత్యేకంగా రూపొందించిన జాల పట్టీ సాంకేతికతతో రెండు రెట్లు అధిక బంధ బలాన్ని కలిగిస్తుంది. ఇది ఉన్నత స్థాయి భౌతిక, రసాయన లక్షణాలతో అన్ని ఆధునిక నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఉంటుంది. అత్యున్నత నాణ్యత కలిగిన "ఎఫ్ ఈ ఐదు వందలు" మరియు "ఎఫ్ ఈ ఐదు వందలు డి" గ్రేడ్‌లు ఉపయోగించి తయారైన ఈ ఉక్కు దండలు, నిర్మాణంలో సుమారు ఇరవై శాతం వరకు ఉక్కు వినియోగాన్ని తగ్గించగలవు. భారత ప్రామాణిక వ్యవస్థ ప్రకారం తయారైన ఈ ఉత్పత్తులు స్థిరమైన నాణ్యతను అందిస్తాయి.

## మలక్‌పేట్ జిహెచ్ఎంసి ఏసిపికి తలనొప్పిగా మారిన అస్మాన్ ఘాట్ ఇల్లీగల్ బిల్డింగ్ బిల్డర్







TS-bPASS
GREATER HYDERABAD MUNICIPAL CORPORATION
TS-bPASS - BUILDING PERMIT ORDER
To, Sri. 1. Mr. POOJALA SRINIVAS, 2. Mrs. POOJALA PADMAVATHI
FILE No. 227258/GHMC/21850/2022
PERMIT No. 227258/12136/GHMC/2022
A APPLICANT DETAILS
B SITE DETAILS
Plot No/Door No: H. NO.16-2-738/4/5/33, ON PLOT NO.33
Locality: ASMANGADH
Village Name: Gaddiannaram
Circle Name: Malakpet Circle 6
Mandal Name: Saidabad
Zone Name: Charminar Zone
District Name: Hyderabad
C DETAILS OF PERMISSION SANCTIONED
Extent of Plot: 209.33 Sq Mtrs (250.36 Sq Yds)
Net Plot Area: 209.33 Sq. Meters
No of floors: Stilt For Parking + 3 Upper Floor
Height: 9 Mts

మలక్‌పేట్, మేజర్‌న్యూస్: ప్లాట్ యొక్క పరిధి 209.33 చ మీటర్లు (205.36 చ యార్డ్స్) ఎత్తు 9 మీటర్లు. స్టిల్ +3ఫ్లోర్ పర్మిషన్ వలన ఈ బిల్డింగ్ మీద ఈ బిల్డింగ్ ప్రక్కకే వున్నా వాళ్ళు హైదరాబాద్ కమిషనర్‌కు, ప్రజావాణిలో, జిహెచ్ఎంసి ఏసీపీ గజానంద్ (మలక్‌పేట్ సర్కిల్ నెంబర్ 6)కి ఈ బిల్డింగ్ మీద కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఇల్లీగల్ బిల్డింగ్ మీద ఏసీపీ జిహెచ్ఎంసి నోటీసులు పంపించడం జరిగింది. ఎందుకంటే ఈ బిల్డింగ్ మీద కంప్లైంట్ వేసిన వాళ్ళు అస్మాన్‌గట్ (సైదాబాద్) ప్రజలు డిమాలిష్ చేయాలని లేదా కనీసం సీజ్ చేయాలని ఒత్తిడి చేస్తున్న సమయంలో మలక్‌పేట్‌లో రాజకీయాలలో చక్రం తిప్పే కింగ్ మేకర్ అనుచరుడు ఇల్లీగల్ బిల్డింగ్ కట్టుతున్న బిల్డర్‌కు మద్దతు ఇస్తు నోటీసులు పంపించవద్దు, సీజ్ చేయొద్దు, డి మాలిష్ చేయకుండా, ఏసీపీకి తలనొప్పిగా మారిన కింగ్ మేకర్ నాయకుడి అనుచరుడు. కంప్లైంట్ ఇచ్చినవాళ్ల పని ఆపాలని ఎన్నోసార్లు జిహెచ్ఎంసి వాళ్లు బిల్డర్ మీద ఒత్తిడి తీసుకొని వస్తే జిహెచ్ఎంసి వాళ్ళను పట్టించుకోకుండా నిర్మాణం జరుగుతుంది. ఇప్పటికైనా జిహెచ్ఎంసి హైదరాబాద్ కమిషనర్, జిహెచ్ఎంసి విజిలెన్స్, జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్ ఏసిపి గజనంద్‌కి మద్దతు ఇవ్వాలని సైదాబాద్ (మలక్‌పేట్) ప్రజలు కోరుతున్నారు.

## దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ : ఎమ్మెల్యే వివేకానంద

దుండిగల్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థానంలో నిలిపిన ఏకైక పార్టీ బిఆర్ఎస్, ఏకైక నాయకులు కేసీఆర్ అని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఈనెల 27వ తేదిన వరంగల్ లో నిర్వహించే వేడుకల సన్నాహక సమావేశంలో భాగంగా సోమవారం 125 - గాజుల రామారం డివిజన్ యండమూరి ఎంక్లేవ్ నందు నిర్వహించిన నాయకుల, కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ అభివృఎద్ధికి నోచుకోకుండా అడుగడుగునా వివక్షణకు గురైన తెలంగాణ ప్రాంతాన్ని స్వరాష్ట్ర సాధన ద్వారానే అభివృఎద్ధి సాధ్యమని నమ్మి 2001 లో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెం.1 స్థాయిలో నిలిపిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా మార్చిన నాయకులు అధినేత కేసీఆర్ అని అన్నారు. ఇంతటి ఘనతను సాధించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లి మన బలాన్ని చాటాలి. ఎందుకు గాను అవసరమైన అన్ని ఏర్పాట్లను నాయకులు కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ భారీ సంఖ్యలో తరలి వెళ్లాలన్నారు. ఈ



కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్, ప్రధాన కార్యదర్శి నవాబ్ భాయ్, యూత్ అధ్యక్షులు తెలంగాణ సాయి, నాయకులు ఇమ్రాన్ బేగ్, మూసా ఖాన్, మక్సూద్, సుంకరి చందు, చెట్ల వెంకటేష్, ఆంజనేయులు, దూలప్ప, రంజాన్, మల్లారెడ్డి నగర్ ఫేస్ -2 అధ్యక్షులు నాగభూషణం, మహిళా నాయకురాలు మామి, దుర్గా, ఊర్మిళ, సాజిదా, అనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని కేటాయించాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ఎస్ ఎఫ్ ఐ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ అబ్దుల్లపూర్ ప్రజా సంఘాల కార్యాలయంలో నూతన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ 11 మందితో ఎన్నుకొన్నారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని అన్నారు. ప్రభుత్వ అధినంలో విద్యా విధానం ఉండాలన్నారు. అనంతరం మండల కమిటీ 11 మందితో ఎన్నుకోగా, మండల అధ్యక్షుడు ప్రణయ్, కార్యదర్శిగా ఫారుక్ పాష, ఉపాధ్యక్షుడు హరిష్, సహాయ కార్యదర్శిగా రిత్విక్, మిగతా వారిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

## డ్రిఫ్ట్‌తో నెక్సస్ మాల్ వేగ విహార భూమిగా మారనుంది

nexus
HYDERABAD

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : వేసవిలో వేడి పెరిగినప్పటికీ, నెక్సస్ హైదరాబాద్ మాల్‌లో వేడి కంటే వేగం ఎక్కువగా ఉండబోతుంది. రేసింగ్ అభిమానులకు సంబరాలు కలిగించేలా, ఏప్రిల్ 25 నుంచి మే 25 వరకు టర్బో డ్రిఫ్ట్ పేరుతో వినూత్న ఆర్ సి కార్ రేసింగ్ ఈవెంట్‌ను నిర్వహిస్తున్నారు.పిల్లలు, టీనేజర్లు, యువత ఇలా అన్ని వయస్సుల వారికీ ఉత్సాహాన్నిచ్చే ఈ కార్యక్రమం మాల్ లోపలే ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రేస్ ట్రాక్‌పై జరగనుంది. మల్టీ ప్లేయర్ డ్రిఫ్ట్ రేస్‌ల రూపంలో ఐదుసార్లు ల్యాప్స్ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒక్కో గేమ్‌లో నలుగురు రేసర్లు తలపడనున్నారు. టికెట్ ధర రూ. 2499గా నిర్ణయించారు.ఈవెంట్ సందర్భంగా మాల్ మొత్తం అడ్రెనలిన్ రష్‌తో నిండిపోతుంది. రిమోట్ కంట్రోల్డ్ కార్ల గర్జన, జేజెలు, ప్రేక్షకుల హర్షధ్వానాలు అన్నీ కలిసి ఒక కార్నివాల్ వాతావరణాన్ని తలపిస్తాయి. వేగాన్ని ఆస్వాదించాలనుకునే వారు, పిల్లలతో సరదాగా గడిపేందుకు చూడాలనుకునే కుటుంబాలు అందరూ పాల్గొనదగిన ఈ కార్యక్రమం. వివరాలుఈవెంట్ పేరు: టర్బో డ్రిఫ్ట్ 3, తేదీలు: ఏప్రిల్ 25 నుండి మే 25, 2025 వరకు, స్థలం: నెక్సస్ హైదరాబాద్ మాల్, ఇక హైదరాబాద్ రేసర్లు సిద్ధంగా ఉండండి హైదరాబాద్‌లో వేగోత్సవం మొదలుకాబోతుంది!

## హైదరాబాద్ జిల్లా టియూడబ్ల్యూజే (143) కార్యనిర్వాక కార్యదర్శిగా రామడుగు వెంకట్



హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే (143) కార్యనిర్వాహక కార్యదర్శిగా రామడుగు వెంకట్ నియమితులయ్యారు. ఇటీవల నాంపల్లి లో జరిగిన కమిటీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వా కార్యదర్శిగా నియమితులైన సీనియర్ జర్నలిస్టు రామడుగు వెంకట్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో టి యు డబ్ల్యూ జే (143) కీలకంగా పని చేసిందని ఉద్యమ సంగ్రామంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ కీలక భూమిక పోషించారని అన్నారు. జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం కృఎషి చేసే టీయూడబ్ల్యుజే (143) లో హైదరాబాద్ జిల్లా కార్యనిర్వాక కార్యదర్శిగా తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని అన్నారు ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే (143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి అస్కానీ మారుతి సాగర్ లకు కృఎతజ్ఞతలు తెలిపారు.

## నిరాడంబరంగా ఎస్ ఎస్ శ్రీనివాస్ జన్మదిన వేడుక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్ జన్మదిన వేడుక నిరాడంబరంగా జరిగాయి. సోమ వారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో శానిటరీ విభాగం సిబ్బంది ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారందరి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి వారికి తినిపించారు. ఈ నెల 16 న తన పుట్టిన రోజు అని, ఆ నాడు తాను నగరంలో లేక పోవడం తో శానిటరీ సిబ్బంది నేడు ( సోమవారం) జన్మదిన వేడుక నిర్వహించారని చెప్పారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ జేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.



# ఈ-సిగరెట్స్-వాప్స్‌పై పంజా విసిరిన తెలంగాణ యాంటి నార్కొటిక్స్ బ్యూరో-నగర పోలీసులు

- ఈ-సిగరేట్లపై ఆకర్షితులవుతున్న అబిడ్స్‌లోని ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థలు,ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు
- డ్రగ్స్‌పై విద్యా సంస్థల్లో విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తున్న టిజిఏఎన్‌బి-నగర పోలీసులు
- నిషేధిత ఈ-సిగరేట్లకు-వేప్స్‌కు అలవాటుపడుతున్న విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని కేందీకరించని ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వాహకులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నగరం నడిబొడ్డులోగల అబిడ్స్ సెంటర్‌లోని ప్రముఖ ప్రైవేట విద్యా సంస్థల యువకులు,చిన్నారులు నిషేధిత ఈ-సిగరేట్లకు, వాప్స్‌కు ఆకర్షితులు కావడంతో, అబిడ్స్ పరిసరాలు వీటికి అడ్డాగా మారాయి. ఈ విషయాన్ని స్వయంగా తెలంగాణ యాంటీ-నార్కొటిక్స్‌బ్యూరో (టిజిఏఎన్‌బి),నగర పోలీసుల దృష్టికి వచ్చింది. దీంతో ఈ విషయాన్ని ఎంతో సీరియస్‌గా తీసుకున్న టిజిఏఎన్‌బి,నగర పోలీసులు ప్రత్యేకంగా అబిడ్స్ సెంటర్‌లోని ప్రముఖ ప్రైవేట్ విద్యా సంస్థలు అయిన లిటిల్ ఫ్లవర్ స్కూల్,సెయింట్ మేరీస్ జూనియర్ కాలేజీ,సెయింట్ జారి గ్రామర్ స్కూల్,రోసరి కాన్‌వెంట్ హైస్కూల్,సుజాత హైస్కూల్,జూనియర్ కాలేజీలవద్ద ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. వీరి నిఘాలో భాగంగా నాంపల్లిలోని హజ్ హౌజ్ సమీపంలోగల శక్తి సాయి కాంప్లెక్స్‌కు చెందిన సాదిఖ్ లాలని,అతని అన్న అనిల్ లాలానీలుకల్సి నిషేధిత వాప్స్,ఈ-సిగరేట్స్‌ను రహస్యంగా అబిడ్స్‌తోపాటు నగరంలోనేగాక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకూడ వీరిద్దరు యువకు లకు,మైనర్ చిన్నారులకు అమ్ముతున్నట్లు టిజిఏఎన్ బి నిఘాలో తేలింది. వీటి అమ్మకాలకోసం ప్రత్యేక ంగా వాట్సాప్ గ్రూప్‌నుసైతం క్రియేట్‌చేసి నట్లు,ఇందులో 500 మంది ఉన్నట్లు,ప్రకటనకోసం కొత్త ఉత్పాత్తులు కావల్సిన వారికి వాట్సాప్ గ్రూప్‌లో తగిన సమాచారం అందిస్తుంటారు. ఇట్టి ఉత్పత్తుల కొనుగోలుకోసం ఆన్‌లైన్ పెమెంట్‌ద్వారా లావాదేవీలు కొనసాగగా, వీటిని కొనుగోలుచేసే కస్టమర్లుమాత్రం యుపిఐ,వాల్లేట్,బ్యాంక్‌ద్వారా డబ్బులను బదిలీ చేసి,నిందితులకు పంపుతుంటారు. న్యూఢిల్లీకి చెందిన అమిత్,ముంబాయికి వసీమ్‌లుకల్సి నిషేధిత ఈ-సిగరేట్లను సరఫరా చేస్తుంటారని టిజిఎన్‌ఏబి వారు తమ ధర్యాప్తులో ఛేధించారు. వీరిద్దరు ప్రధానంగా హవాలా ఆపరేటర్స్ అయిన నగ రానికి చెందిన మంగీ రాంజీ గౌతం, సి.ఆర్.శర్మలకు డబ్బులను అందజేసేవారని వారు తెలిపారు. మొత్తానికి టిజిఎన్‌ఏబి అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి, నిషేధిత ఈ-సిగరేట్లపై.వాప్స్‌పై గట్టి నిఘా పెట్టడంవల్ల, దీనివెనుక ఏవరెవరి హస్తం ఉందో నిగ్గుతేల్చారు. ఇప్పటికే వీటికి బానిసైన చిన్నారులు,యువకుల తల్లిదండ్రులు ఇండ్లకువెళ్ళి, తల్లిదండ్రులకు ప్రత్యేకంగా పోలీసులు తగిన అవగాహన కల్పిస్తు న్నారు. తమ కళాశాల, పాఠశాలకు చెందిన కొంత మంది విద్యార్థులు ,చిన్నారులు ఈ -సిగరేట్లకు, వాప్సేకు ఆకర్షితులవు తున్న వారిపై ఆయా కళాశాల యాజమాన్యా లు,పాఠశాలల యాజమాన్యాలు తమకేమిపట్టన ట్లుగా వ్యవహారించడంవల్లనే,వీరు వీటిబారినప డుతున్నారనే విమర్శలు ప్రజలనుంచి, మేధావులనుంచి,వివిధ స్వచ్చంధ సంస్థలనుంచి వినవస్తున్నాయి. ఆయా కళాశాలల,పాఠశాలల యాజమాన్యాలు కేవలం ఫీజులమీద చూపుతున్న దృష్టిని,వీటిమీదగాని, విద్యార్థులమీద, చిన్నారుల మీద చూపడంలేదనే ఆరోపణలు వినవస్తున్నాయి.




# బాలాపూర్లో చోటు చేసుకున్న దారుణం

★మెడికల్ డ్రగ్స్ తీసుకొని యువకుడు మృతి... ఇద్దరి పరిస్థితి విషమం





బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 21): మెడికల్ డ్రగ్స్, ఇంజక్షన్ల తీసుకొని ఓ మైనర్ యువకుడు మృతి చెందిన,ఇద్దరు పరిస్థితి విషమంగా నున్న ఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. రాచకొండ కమిషనరేట్ బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మెడికల్ డ్రగ్స్ తీసుకొని ఇంటర్మీడియట్ విద్యార్థి మొహమ్మద్ అబ్దుల్ నాసర్ (17) మృతి చెందారు. బాలాపూర్ ఇన్స్పెక్టర్ ఎం. సుధాకర్ తెలిపిన వివరాలు ప్రకారం... సుల్తాన్ పూర్ కు చెందిన మొహమ్మద్ అబ్దుల్ నాసర్ (17) ఫస్ట్ ఇయర్ ఇంటర్మీడియట్ చదువుతున్నాడు, అది ప్రాంతానికి చెందిన షాబాజ్ (22) మరో మైనర్ యువకుడుతో ఆముగ్గురు విద్యార్థులకు మెడికల్ డ్రగ్స్ విక్రయిస్తున్న షాహినగర్ చెందిన నాసర్ స్నేహితుడు సాహిల్(22) వద్ద గుర్తు తెలియని మాత్రలు, ఇంజక్షన్లు కొనుగోలు చేసే వారు అంటఅని తెలిపారు. దీంతో సాహిల్ మత్తు ఇంజక్షన్లను నాసర్ తోపాటు షాబాజ్ మరో యువకుడికి ఇచ్చారు. ఆ ముగ్గురు కళ్ళు తిరిగి స్పృహ తప్పిన వెంటనే అపస్మార్క స్థితికి చేరుకుంటున్నా వారిని నాసర్ ను ఉస్మానియా ఆస్పత్రికి మిగతా ఇద్దరిని ఓ వై సి ఆసుపత్రికి తరలించారని వెల్లడించారు. అనుమతులు లేకుండా మత్తు ఇంజక్షన్లు టాబ్లెట్లు అమ్ముతున్న సాహిల్ అనే యువకుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

## –ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై ప్రణయ్




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21) ః ఈనెల 25,26,27వ తేదీల్లో ఖమ్మం పట్టణంలో జరిగే 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.వై ప్రణయ్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ చేవెళ్ల డివిజన్ కమిటీ సమావేశం సోమవారం అంబేద్కర్ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శి అరుణ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్రంలో బీజేపీ తీసుకుని వచ్చిన నూతన విద్యావిధానం అమలు చేయాలంటే దేశంలో 4లక్షల82వేల కోట్లు అవసరం కాగా 1,25,000 కోట్లు అంటే కేవలం మొత్తం బడ్జెట్‌లో 2.32శాతం మాత్రమే కేటాయించారన్నారు. కేంద్రం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దేశ విద్యారంగానికి తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్, ప్రైవేట్ రంగానికి విద్యను అప్పజెప్పే కుట్రలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యకు బడ్జెట్ నిధులు కోతలు పెట్టడాన్ని నిరసనగా అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానున్న బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు మంత్రిని నియమించాలన్నారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీ వేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నూతన డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు ఎర్రవల్లి శ్రీనివాస్, డివిజన్ ఉపాధ్యక్షులు సమీర్, యశ్వంత్, వివేకానంద, దిలీప్, సహాయ కార్యదర్శులు చరణ్‌గౌడ్, చందుతేజ, పండు, సోషల్ మీడియా చిరంజీవి, సాయిగణేష్, డివిజన్ కమిటీ సభ్యులు దేవేందర్, సాయిగౌడ్, రాహుల్, హరికృష్ణ, బన్ని, నవీన్, శశాంక్ తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల వెరిఫికేషన్

## – కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర




గండిపేట్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 21): బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్ ను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర వెల్లడించారు. సోమవారం కార్పోరేషన్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, లబ్ధిదారుల జాబితా వెరిఫికేషన్, వార్డు అధికారుల ద్వారా రాజీవ్ యువ వికారం దరఖాస్తుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర మాట్లాడుతూ.. వార్డు అధికారులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. వెరిఫికేషన్ ప్రక్రియలో ఎలాంటి సందేహాలు ఉన్నా తమ దృష్టికి తేవాలని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మేనేజర్ ఈ.మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఆర్ఓ కే.శికుమార్, ఏఈఈ వీ.రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని గద్దె దించితే కార్మికుల సమస్యలు తీరుతాయి : సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ




శంషాబాద్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : రాష్ట్ర స్థాయి భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలు రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు ఆధ్వర్యంలో శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ అంబేద్కర్ విగ్రహం నుంచి భారీ ఎత్తున భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత దేశ అభివృద్ధికి నిర్మాణ రంగంలో పనిచేస్తున్న వివిధ అనుబంధ కార్మిక పాత్ర ఎంతో ఉందని ఆయన అన్నారు. కానీ కార్మికులకు శ్రమకు తగ్గ ఫలితం లేకుండా పోయింది అందుకు ఈ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలని అన్నారు. కేంద్రంలో పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నేడు నరేంద్ర మోడీ ప్రభుత్వం 24 చట్టాలను రద్దు చేసి కార్మికులకు అన్యాయం చేసిందని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికీ 6 వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా 600ల కోట్ల రూపాయలు వున్న ఎలాంటి ప్రయోజనం కార్మికులకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీని గద్దె దించే వరకు ప్రతి ఒక్కరూ ఏఐటీయూసీ సీపీఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ అధ్యక్షులు పానుగంటి పర్వతాలు బహిరంగ సభ ముఖ్యఅతిథి డాక్టర్ కే నారాయణ, సిపిఐ జాతీయ కార్యదర్శి ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు పాలమాకుల జంగయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎం నరసింహ ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గన్న అరపు రమేష్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సామిడి శేఖర్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్ హరి సింగ్ నాయక్ ఎం శ్రీను నాయక్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే నర్సింహారెడ్డి జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.




# నేడు భూ భారతిపై అవగాహన సదస్సు

- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- రైతులు అధిక సంఖ్యల్లో హాజరు కావాలి
- తహసీల్దార్ ఎంవివి ప్రసాద్



మంచాల, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 21) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై నేడు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఎంవివి ప్రసాద్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. నేడు మండల కేంద్రంలోని దండేట్కర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10:30 ని.లకు భూ భారతి పోర్టల్‌పై నిర్వహించే అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డితో పాటు, స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హజరవుతారని తెలిపారు. కావున మండలంలోని ప్రజలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు హాజరు కావాలని కోరారు.